జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు

నేడు ఉగాది సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(సోమవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 30 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 22 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం, చైత్రమాసము, ఉత్తరాయణము, వసంత రుతువు, సూర్యోదయం : 06:15 AM, సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము, ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,మార్చి29(ప్రజాజ్యోతి): ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి

మిగతా1 2లో..

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

- ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు
- భూసేకరణకు వెనుకాడకుండా రోడ్లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం

ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 29(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష జ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర

మిగతా 2లో..



## మయన్మార్‌లో వరుస.. భూకంపాలు

- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమ్మరంగా సహాయక చర్యలు
- భారత్ సాయం అందచేత
- ఆపరేషన్ బ్రహ్మాగా నామకరణం

న్యూఢిల్లీ,మార్చి29(ప్రజాజ్యోతి): మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది.

మిగతా 2లో..



## కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ సిద్ధమే

ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం రేవంత్

కొడంగల్,మార్చి29(ప్రజాజ్యోతి): తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ

మిగతా 2లో..

## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి

ఖమ్మం,మార్చి29(ప్రజాజ్యోతి): మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు.

మిగతా 2లో..

## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

సీఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ

నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి



సిమ్లా,మార్చి29(ప్రజాజ్యోతి): తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది,

మిగతా 2లో..

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ

సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం

నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం

పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

సూర్యాపేట,మార్చి29(ప్రజాజ్యోతి): సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు

మిగతా 2లో..


## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

హైదరాబాద్, మార్చి28(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఈక్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును

మిగతా 2లో..







# సంపాదకీయం

## విశ్వావసు ఉగాదికి స్వాగతం !

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

## మాల కుల సంఘం పెద్దమనుషుల ఏకగ్రీవ ఎన్నిక

పర్వతగిరి, మార్చి 29 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండల కేంద్రం అల్లూరి కాలనీ మాల కుల సంఘం పెద్దమనుషులను నాదారపు నరసయ్య చీదురు మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుల పెద్దమనిషిగా



వ్యవహరించిన చీదురు కిష్టయ్య అనారోగ్య కారణం వల్ల మృతి చెందడంతో సంఘం పెద్దమనుషులను మరల ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దమనిషి చేదురు మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు నిర్వర్యం చేయనని, కుల సంఘానికి సంబంధించిన ఏ విషయమైనా అందరితో చర్చించి, ముఖ్యంగా యువకుల సహాయ సహకారాలు సలహాలు ఉపయోగించుకొని ముందుకు వెళ్దాము అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల రాజు, నాగుల బాబు, చీదురు తిరుపతి, తాటి మల్లయ్య, శంకర్, ప్రవీణ్, యాకయ్య, వెంకన్న, రాజు, సారంగపాణి, ఉప్పలయ్య, నవీన్, వెంకన్న, మల్లయ్య, వెంకటయ్య, పళ్ళ వెంకన్న, నరసయ్య, రాములు, లచ్చన్న,, హిళలు, కాలనీవాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి..

స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు.

# అవినీతి సర్కార్‌కి రేట్ ఫిక్స్

### ప్రజా పాలన కాదు పేద ప్రజల కష్టాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ పాలన
### కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం లో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి
### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తల్లోజు ఆచార్య



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి: మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా ఈరోజు లిచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు కల్వకుర్తి ఇన్చార్జ్ తల్లోజు ఆచార్య దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసారని, కేవలం కేంద్ర ప్రభుత్వా నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అమృత్ మిషన్ నిధులతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పన్నుల పెంపు కారణంగా సామాన్య ప్రజలకు భారం కలిగించడంతోపాటు మధ్యతరగతి కుటుంబాల జీవితాలలో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. వెంటనే పన్నుల పెంపును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద ప్రజలను ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. తల్లోజు ఆచార్య మాట్లాడుతూ మీదిపేట్లో పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించకపోతే రానున్న రోజుల్లో రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు పేద ప్రజల ఇంటిపై పన్నుల భారం మోపడం కాంగ్రెస్ పాలకు ఇది పరాకాష్ట అని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఏ విధంగా చేసిందో కాంగ్రెస్ ప్రభుత్వం అదే ధైర్యం వెళ్లి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు రానున్న ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పి ఇంటికి పరిమితం చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేంవత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విపక్షనేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు- లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందున్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొవాల్సిఉంటు-ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్‌లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే -టె-ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

# మయన్మార్‌లో వరుస.. భూకంపాలు



మొదటిపేజీ తరువాయి..

ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు- భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు-, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు-అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.



## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం


మొదటిపేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.

## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

మొదటిపేజీ తరువాయి..

ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.



## కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

మొదటిపేజీ తరువాయి..

వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

మొదటిపేజీ తరువాయి..

విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరికరాలు కొనుగోలు చేశారా.. ఆ ఆదేశాలు మీకు ఇచ్చింది ఎవరు.. అని ప్రశ్నలు అని ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు టీమ్స్ ఏర్పాటు వెనుక మీ పాత్ర ఏంటి.. ప్రభుత్వంతో ప్రత్యక్ష ప్రమేయం లేని మీరు అసలు ఫోన్ ట్యాపింగ్‌లో ఎందుకు ఇన్వాల్వ్ అయ్యారు.. అంటూ పలు భిన్న కోణాల్లో శ్రవణ్ రావును సిట్ బృందం విచారణ చేపట్టింది.



**LOSS OF PASSPORT**

**Vinay Janagani,** S/o Srinivas, R/O H.No: 18-104/A, Gandhi Road, Husnabad, Siddipet Dist, I Have lost my passport 21 March 2025 bearing No. B9132446 issued at Hyderabad While Iam going to My Residence To Meeseva Center near old MRO Office at Husnabad If found anybody pls contact. **9676411798.**

## కుమురం భీం పోరు గ్రామాల్లోనే త్రాగునీటి సమస్యలు

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్**




**కొమరం భీం జిల్లా ప్రతినిధి 29 మార్చ్ ప్రజా జ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని దశాబ్దాల క్రితమే కుమురం భీం పోరాడినప్పటి పోరు గ్రామాల్లో సైతం మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించడం కోసం తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ డిమాండ్ చేశారు. సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ సమావేశం ఆసిఫాబాద్ పట్టణ కార్యాలయంలో కామ్రేడ్ దుర్గం దినకర్ అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ మాట్లాడుతూ ఆదివాసి గ్రామాలలో తీవ్రమైన మంచినీటి సమస్య ఉందని ఆదివాసీలు అంటేనే ప్రభుత్వాలకు చిన్న చూపు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు తిర్యాని మండలం గుండాల మంగి మాణిక్యాపూర్ గ్రామాలలో సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. వాంకిడి మండలం రింగారిట్ గ్రామంలో 30 కుటుంబాలు ఉంటాయని కేవలం ఒక్క బోరు మాత్రమే ఉందని అన్నారు అనేక గ్రామాలలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఉన్నప్పటికీ నీళ్లు రావడంలేదని అలంకారప్రాయంగా ఉన్నాయని అన్నారు జోడేఘాట్ బాబేజరి పాటగూడ గ్రామాలలో సమస్య ఉందని అన్నారు జైనూరు, సిర్పూర్ యు లింగాపూర్ మండలాలలో సైతం చాలా గ్రామాలలో నీటి సమస్య ఉందని ఎండలు తీవ్రమవుతున్నాయని కావున యుద్ధ ప్రతిపాదికన నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు అదేవిధంగా మొన్న కురిసిన అకాల వర్షాలకి పంట నష్టం బాగా వాటిలిందని వీటితోపాటు అనేక ఇల్లు కూలిపోయాయని వెంటనే సర్వే చేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్ దుర్గం దినకర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజ%ళి% ఆనంద్ కుమార్ గోడిసెల కార్తీక్ కొరెంగా మాల శ్రీ, సిహెచ్ సాయి క్రిష్ణ గెడం టికానంద్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య నేరంతో సమానం - సిఐ శశిధర్ రెడ్డి..





**మందమర్రి, మార్చి 29 ప్రజాజ్యోతి :** మందమర్రి మద్యం తాగి పట్టుబడిన వ్యక్తులకు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ వేదికగా సిఐ శశిధర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మందమర్రి, రామకృష్ణ పూర్, కాసిపెట్, దేవాపూర్ ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించినట్లు తెలిపారు. మరికొందరిని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకున్నట్లు నలభై ఏడు మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వారందరినీ కోర్టులో హాజరు పర్చడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం హత్య నేరంతో సమానం అని నూటికి తొంభై శాతం ప్రమాదాలు, నేరాలు మద్యం మత్తులో జరుగుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజశేఖర్, ఆంజనేయులు, శ్రీనివాస్, ఏఎస్సై మాజిద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఇఫ్తార్ విందు



**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలో తాజ్ వాలే మసీదులో బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ముస్లిం మదపెద్దలతో కలిపి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని. ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు ఈ రంజాన్ పండుగను చాలా ఆనందంగా జరుపుకోవాలని హిందూ ముస్లిం ఐక్యతను చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బెల్లంపల్లి మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆలీ భాయ్, టౌన్ జనరల్ సెక్రటరీ కాలిమ్ గ నాయకులు మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్,, తరుణ్, తదితరులు పాల్గొన్నారు...

## రాజీవ్ యువ వికాస్ స్కీం గడువు పెంచాలి




**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ స్కీము మార్చి 17 నుండి ఏప్రిల్ 5 వరకు ముగుస్తుందని ప్రకటించినారు. యువకులు ఈ స్కీం కొరకు దరఖాస్తు చేసుకునే సందర్భంలో సైట్ కొన్ని రోజులు సరిగా పని చేయక పోవడం వలన యువకులు దరఖాస్తులు సకాలంలో సమర్పించుకోలేక పోతున్నారు.

కావున ఈ స్కీమును పొడి గించవలసిందిగా కోరడమైనది. కొత్త రేషన్ కార్డులు ఇవ్వని కారణంగా చాలామంది యువకులు ఈ స్కీము వర్తించుట అరత కోల్పోతున్నారు. కావున రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకొనుటకు వీలు కల్పించవలెను. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఏప్రిల్ నెల నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా ఎంతోమంది పేదలకు అందేలా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. బెల్లంపల్లి అన్ని వార్డులలో మంచినీరు వారానికి ఒక రోజు కూడా ఇవ్వడం లేదు ఈ వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేయాలి. బెల్లంపల్లి పట్టణంలోని అన్ని వార్డులలో చెత్త పేరుకు పోతున్నది దుర్గంధంలో పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కోర్టు ముందున్న డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను తొలగించి అక్కడ నుండి డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి పట్టణము నకు దూరంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి శాశ్వత పరిష్కారం చేయాలని స్థానిక ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి కోరడమైనది. ఈ కార్యక్రమంలో కొంకుల రాజేష్ పట్టణ సహాయ కార్యదర్శి రత్నం రాజ్యం బొంకూర్ రామచందర్ గూడెం మహేందర్ రెడ్డి పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన కార్యక్రమం





**భీమిని మార్చ్29( ప్రజా జ్యోతి) :** వ్యవసాయ,పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు,సమన్వయం తో గ్లైసిల్ మరియు నకిలీ పత్తివిత్తనాల పైన శనివారం రైతులకు భీమిని రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వీరన్న మాట్లాడుతూ గ్లైసిల్ విత్తనం వేసి గ్లైఫోసినెట్ అనే గడ్డి మందు స్ప్రే చెయ్యడం వల్ల పర్యావరణం అలాగే అనారోగ్య సమస్యలు వస్తాయి అని భవిష్యత్తులో భూములు నిస్సారంగా అయ్యే ప్రమాదం ఉంది అని రైతులకు వివరించారు, భూమిలో మొక్కకు ఉపయోగ పడే సూక్ష్మ జీవులు చనిపోతాయి అని వీటివల్ల భూమి నిస్సారంగా మరి ఏ పంట వెయ్యడానికీ కూడా పనికి రాకుండా పోతాయి అని తెలిపారు,పత్తి విత్తనాలు కొనే రైతులు తప్పకుండా లైసెన్స్ ఉన్న షాప్ లో మాత్రమే కొనుగోలు చెయ్యాలి అని కొన్న తర్వాత రశీదు తీసుకోనీ పంట చేతికి వచ్చే వరకు జాగ్రత్త గా ఉంచుకోవాలి అని అని తెలిపారు.ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్లైసిల్ విత్తనాలు అమ్మిన కొన్న చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని,ఎవ్వరుకుడా నకిలీ పత్తివిత్తనాలు వేసి నష్టపోవద్దు అని,పత్తి విత్తనాలు వేసిన తరువాత రైతులు మమ్మల్ని ఎవరు పట్టుకుంటారు అనే ధోరణిలో రైతులు ఉంటే గ్లైఫోసినెట్ గడ్డిమందు దొరికిన కూడా వారు శిక్షార్హులే అని ఆదేవిదంగా అనుమానం వచ్చిన ప్రతి రైతు చెనులో మొక్క ఆకులు తీసుకొని ల్యాబ్ కీ పంపడం జరుగుతుంది అని అవి గ్లైసిల్ అని తేలితే ఆ రైతు పై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు .రైతులకు అన్నివిధాలుగా వ్యవసాయ శాఖ మరియు పోలీస్ అధికారులు అండగా వుంటారు అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ తియ్యడం జరిగినది. ఇ కార్యక్రమంలో భీమినిమండల వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్ కుమార్,ఆఫ్రోజ్ మరియు కార్తీక్ లు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగర్స్ రవీందర్ రావు మరియు అధిక సంఖ్యలో రైతులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి 8వ వార్షికోత్సవం

- జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని స్వయంగా రక్తదానం చేసిన బెల్లంపల్లి సివిల్ జడ్జి ముఖేష్ కుమార్
- రక్తదానం ప్రాణదానం: బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ
- జనహిత సేవలు అభినందనీయం:మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస






**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత సేవా సమితి 8 వ వార్షికోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో బెల్లంపల్లి పట్టణం తాపీ సంఘ భవనంలో తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.మెగా రక్తదాన శిబిరం లో 122 యూనిట్ల రక్తం సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి సివిల్ జడ్జి ముఖేష్ కుమార్ హాజరై రక్త దానం చేసి రక్తదానం ఒక ప్రాణాన్ని కాపడుతుందని ప్రజలందరూ రక్త దానం పై అపోహలు వీడి రక్తదానానికి ముందుకు రావాలని కోవారు. రక్తదాతలకి అభినందన పత్రాలు అందజేశారు జనహిత సేవా కార్యక్రమాలు అభినందనీయమని రక్తదాతలని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఆర్డీఓ హరిక్రిష్ణ గారు హాజరై రక్తదాత లకు ప్రశంసా పత్రాలు అందించారు అనంతరం మాట్లాడుతూ అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది అని ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు కార్యక్రమం నిర్వహించిన జనహిత సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ హాజరై రక్తదాతలని అభినందించి రక్తదాతలకి అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానమని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న రక్త దాతల కి రెడ్ క్రాస్ సొసైటీ సబ్యులకు సిబ్బంది కి జనహిత సబ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు జనహిత సేవా సమితి 29 మార్చి 2017 ఉగాది పర్వదినం సందర్భంగా ప్రారంభమై ఈ రోజు తో ఎనిమిది వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందని ఎనిమిది సంవత్సరాలలో దాతలు సభ్యుల సహకారంతో చలివేంద్రం ద్వారా దాహార్తిని తీర్చడం, జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 23 లక్షల వ్యయంతో కొన్ని వేల మంది ఆకలి తీర్చడం జరిగిందని, రక్తదాన శిబిరాలు, నేత్రదాన కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం పంపిణీ, కోవిడ్ సమయంలో నిత్యావసర సరుకులు పంపిణీ, ఐసోలేషన్ సెంటర్ లో భోజనం పంపిణీ, ఇద్దరు వృదులకి ఇంటి నిర్మాణం, నిరుపేదల కి దుప్పట్లు పంపిణీ, ఆపదలో అవసరం ఉన్న వారికి వైద్యానికి, విద్యకు,క్రీడల కొరకు ఆర్థిక సహాయం అందజేయడం, బెల్లంపల్లి పట్టణంలో నిత్య జనగణమన కార్యక్రమం నిర్వహించడం, ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ, యోగ శిక్షణ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, రెడ్ క్రాస్ సిబ్బంది జనహిత సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ల ఆవిష్కరణ

- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, యాంటీ డ్రగ్ కమిటీ ఇన్చార్జ్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడొద్దని పిలుపు

**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి) :** యాంటీ నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను శనివారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆవిష్కరించారు. యాంటీ డ్రగ్ కమిటీ కళాశాల ఇన్చార్జి డాక్టర్ బొంకూరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

**మత్తు పదార్థాల బారిన పడొద్దు :** కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు/ డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని సూచించారు. దీనివల్ల ఆరోగ్యం మరియు భవిష్యత్తు పాడవుతుందని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు రూపొందించిన పోస్టర్లను కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది అందరితో కలిసి ఆవిష్కరించారు.

**కార్యక్రమాలు చేపడతాం :** యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు చేపట్టిన వివిధ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియజేసి వారి చేత




యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు రూపొందించిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారంగా చేపడతామని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన





**బోథ్, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని బాబేర గ్రామంలో ఉపాధి హామీ పనులను శనివారం ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. ఉపాధి హామీలో భాగంగా చేపడుతున్న వ్యవసాయ చెరువు పనులను పరిశీలించి పలు సూచనలను చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు హాజరుకావాలని కోరారు. అలాగే వంద శాతం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి పని కొలతల ప్రకారం చేయాలని చెప్పారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులలో చేపడుతున్న చర్యలవల్ల భూగర్భ జలాలు పెంపొందడా నికి ఎంతో ఆస్కారం ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఉపాధి హామీ కూలీల పనితీరుకు ప్రశంసిస్తూ స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## వారసంత వేలంపాట దక్కించుకున్నా సామల వేంకటేశం



**బేజ్జూర్ మార్చి 30(ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలో శనివారం స్పేషల్ ఆఫీసర్ అబ్దుల్ . కార్యదర్శి తుకారాం ఆధ్వర్యంలో వార సంత వేల పాటనిర్వహించారు. ఈ వేలం పాటలో సామల వేంకటేశం 330000/-లకు దక్కించుకున్నారు. ఒక్క సంవత్సరంవరకు వర్తిస్తుందని తేలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ వసంత్.పంచాయితి సిబ్బంది.వేలం పాటదారులు. తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక





**బోథ్, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** బోథ్ సోనాల మండల ఫోటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గాన్ని శనివారం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ బుస లక్ష్మణ్ మండల ఫొటోగ్రఫీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకుపోతున్న క్రమంలో ఫొటోగ్రఫీ ఫోటోగ్రపర్స్ కు ఉపాధి కరువవుతున్న నేపథ్యంలో ఫొటోగ్రఫీ మిత్రులకు తనవంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జుకంటి సదాశివ్ ప్రధాన కార్యదర్శి ముప్కాల రాజేశ్వర్ ఉప అధ్యక్షులు దండారి రంజిత్ కోశాధికారి కడెర్గుల గణేష్ సలహాదారులు కడెర్గుల రోహిత్. జింక దేవేందర్. పిసారా నితీష్ గౌడ్ బోథ్ సోనాల మండల ఫొటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీల పోరు గర్జన విజయవంతం చేయాలి


**– హలో బీసీ చలో ఢిల్లీ**

**– బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబదెలహు కుమార్**




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, మార్చ్ 29( ప్రజాజ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని శ్రీ చైతన్య జూనియర్ %ఇ% డిగ్రీ కళాశాల లో బీసీల పోరు గర్జన వాల్ పోస్టర్లులు విడుదల చేయడం జరిగింది. లహు కుమార్ మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థులు ఢిల్లీకి దండు కట్టి తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రధాన నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 42 శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ విద్యా సంఘం జిల్లా అధ్యక్షులు లోబడే లాహుకుమార్ డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్షం కాదని ఇది బీసీల సామాజిక హక్కు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణ చేపట్టి డేడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి బిసి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించి పార్లమెంటుకు పంపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అదేవిధంగా ప్రధాన నరేంద్ర మోడీ కూడా బీసీల పైన ప్రేమను కనబరిచి బీసీ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింపజెసి బిసిన పక్షన నిలబడాలని అన్నారు. పాల్గొన్నవారు. రమేష్, రాకేశ్ శ్రీనివాస్. సంతోష్. శ్రీకాంత్. అశ్విని శిరీష, మౌనిక,మనిషా, సంధ్య రాణి తదితరలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగుల బతుకు మారేనా



**ఆసిఫాబాద్, మార్చ్ 29 ప్రజా జ్యోతి ప్రతినిధి :** యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్ కింద దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఏప్రిల్ 5ను తేదీ గడువుగా నిర్ణయించారు. దరఖాస్తుల పరిశీలన తర్వాత ఎంపిక ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి వెంచర్లకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ప్రవేశపెట్టింది. ఈ పథకం వ్యవస్థాపకత,ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించడానికి సబ్సిడీలతో పాటు రూ3 లక్షల వరకు రుణాలను అందిస్తుంది.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా మీసేవ కేంద్రాల్లో నిరుద్యోగ యువతీయువకులు జిల్లా వ్యాప్తంగా మండలాల్లో రాజీవ్ యువ వికాసం పథకానికి మీసేవ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో మీసేవ కేంద్రాలలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలువురు జిల్లా, మండలాలకు చెందిన నిరుద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతి యువకులకు మంచి సదవకాశం అని ఆశాపడుతున్నామన్నారు.రాజీవ్ యువ వికాసం పథకంతోనైన నిరుద్యోగుల బతుకులు కాసింతో కూసింతో మారుతుందని. నిరుద్యోగులు తెలుపుతున్నారు.అర్హులైన నిరుద్యోగ లబ్దిదారులకు ఈ పథకం వర్తింప జేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీమ్ ను తీసుకువచ్చారు. రూ. ఆరు వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే ఈ స్కీమ్ ను లాంఛనంగా ప్రారంభించగా. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు ఉంటే పరిష్కరిస్తా
- ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 29(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని...ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. జిల్లెల చిన్నారెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం వనపర్తి పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రంగారావుతో కలిసి ఆయన వార్డులలో గల పేషంట్లను పలకరించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకోని సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చిన్నా రెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో కావలసిన వసతుల గురించి సూపర్డెంట్ తో అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో గల క్యాంటీన్ లో ఆహార వంటకాలను పరిశీలించి నాణ్యత గల పౌష్టికాహారాని రోగులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు, అడ్వకేటర్ బాబా, గోపాల్ పేట్ కాంగ్రెస్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, భాస్కర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు




**కల్వకుర్తి, మార్చ్ 29 (ప్రజా జ్యోతి):** సిపిఎం పార్టీ కల్వకుర్తి ఏరియా కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం కల్వకుర్తిలో ముఖ్య కార్యకర్తలతో జరిగినది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్తం పర్వతాలు హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద రైతులకు పంట సాగు కోసం ఇప్పటికీ రెండు సార్లు ఇవ్వాల్సినటువంటి డబ్బులు కనీసం మూడు ఎకరాల లోపు రైతులకు పూర్తిగా ఒకసారి కూడా అందలేదని వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈసారి జిల్లా వ్యాప్తంగా పల్లి పంట దెబ్బతిని అదేవిధంగా మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక ఈరోజు బోర్లు అడుగంటిపోయి రైతులు ఆర్థికంగా అప్పుల పాలు అయ్యారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణం మాఫీ కాలేదని రైతు భరోసా సక్రమంగా అమలు చేయలేదని ప్రైవేటు అప్పులు తెచ్చి ఒక్కొక్కరు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టాల పాలయ్యారని అన్నారు రైతు భరోసా ఇచ్చి, 2 లక్షల వరకు రుణం చెప్పిన ప్రకారం పూర్తిగా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని పర్వతాలు డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు 2500 ,విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధాప్య పెన్షన్ 4000 వరకు పెంచుతామని చెప్పిన హామ నిలబెట్టుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే జిల్లా మొత్తం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి. ఆంజనేయులు జిల్లా నాయకులు పి. పరశురాములు జిల్లా నాయకులు సి.బాల్రెడ్డి కల్వకుర్తి ఏరియా కమిటీ సభ్యులు కిషోర్, చెన్నయ్య, కృష్ణారెడ్డి, రాజు, శ్రీనివాసులు ,రామకృష్ణ, సురేష్, జగన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లకు కొత్తగా మరో 4 విద్యుత్ 33/11 సబ్ స్టేషన్లు మంజూరు

- ఇప్పటివరకు మొత్తం 12 సబ్ స్టేషన్లు మంజూరు - రూ. 14.60 కోట్లతో కొత్త సబ్ స్టేషన్ల పనులు
- గొల్లపల్లి, ఆలూరు, రాణి పేటతో పాటు జడ్చర్ల పట్టణంలో కొత్త సబ్ స్టేషన్లు
- కొత్త సబ్ స్టేషన్ల తో మెరుగుపడనున్న విద్యుత్ సరఫరా - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల : మార్చి 29 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల నియోజక వర్గంలో కొత్తగా నాలుగు విద్యుత్ 33/11 %ఎజ% సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. రూ.14.60 కోట్ల రూపాయల వ్యయం తో ఈ కొత్త సబ్ స్టేషన్ల ను నిర్మించనున్నారని వివరించారు. జడ్చర్ల నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 కొత్త సబ్ స్టేషన్ల ను మంజూరు చేయడం జరిగిందని శనివారం మీడియా కు విడుదల చేసిన ప్రకటన లో గుర్తు చేశారు. ఇది కాకుండా ఇప్పుడు అదనం గా మరో 4 సబ్ స్టేషన్ల ను ఇప్పుడు మంజూరు చేశారని తెలిపారు. జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి, ఆలూరు గ్రామాలతో పాటు జడ్చర్ల పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతానికి ఒక సబ్ స్టేషన్ మంజూరు అయిందన్నారు. ఇది కాకుండా మిడ్జిల్ మండలంలోని రాణిపేట కు మరో సబ్ స్టేషన్ మంజూరు కావడం జరిగిందని వివరించారు. ఈ సబ్ స్టేషన్లలో గొల్లపల్లి సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.53 కోట్లు, ఆలూరు సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.86 కోట్లు, జడ్చర్ల పట్టణం లో నిర్మించే సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.54 కోట్లు, రాణి పేట సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.67 కోట్లు చొప్పున మొత్తం రూ.14.60 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం తో విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడుతుందని చెప్పారు. గతంలో మంజూరు అయిన 8 సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు కూడా సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి ఆదేశించారు. అనంతరం విద్యుత్ సమస్యను పరిష్కరించిన జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రైస్తవులపై దాడులు సరి కాదు సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్

- ఒకే మతం అనేక మతాలను చంపి భారతదేశ నే శాసించాలని చూసిన శాసించిన వ్యక్తి ఈ భూమ్మీద శాశ్వతంగా ఉండలేదు కదా
- క్రైస్తవుల పై దాడులు రోజూ రోజూకి పెరిగిపోతున్నాయని క్రైస్తవులను హింసించడం సరికాదు
- మతాల పేరుతో మనుషులు నాశనం అవుతున్నారు - మతాలు అనేది మనుషులు ఏర్పరచుకున్నారు
- ఏ వ్యక్తిని కోసినా ఒకే రక్తం దాంట్లో మార్పు లేదు కదా మరి ఎందుకు అంతా మత పిచ్చి
- భారతీయులం అంటేనే లౌకిక రాజ్యం ఇలాంటి రాజ్యంలో మత విద్వేషాలు ఎందుకు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 29:** ఎర్రవల్లి మండలం యాక్తపురం గ్రామవాసి సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ భారత దేశంలో క్రైస్తవులు ప్రేమను పంచేవారు. శత్రువులను సైతం ప్రేమించే వారని అలాంటి వారినిచంపడం. హింసించడం తగదని హితవు పలికారు, క్రైస్తవులు మంచి మార్గాన్ని బోధిస్తున్నారని. మతాన్ని మార్చడంలేదని క్రైస్తవుల పై దాడులు చెయ్యడం ఎంత వరకు సమంజసం అని ముందుగా మనమందరం భారతీయులం కులం, మతంఅంటూ కొట్టుకుచస్తుంటే భావి తరాలకు మనం ఏం నేర్పిస్తునట్లు కాబట్టి మనం అందరం కలసి జీవించడం ప్రేమను పంచడం నేర్చుకున్నప్పుడే మన దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందు తుందని మత నాయకులు ప్రేమను బోధించాలి తప్ప. విద్వేషపు విత్తనాలు నా ట డ ం న రి కా ద ని కులాలు మతాలు వేరైనా మనమఅంత భారతీయులం మర్చిపోకండి ఎవరిని కోసిన ఎవరిని చంపిన ఒకే రక్తం దాంట్లో మార్పు లేదు కాబట్టి ఎవరి మతం వాళ్ళది అంతేకా క్రైస్తవులను చంపితే ముస్లింలను చంపితే లను చంపితే వచ్చేది ఏమీ లేదు ఒకవేళ ఒకే మతము భారతదేశ ని శాసించందనుకుంటే ఆ శాసించిన వ్యక్తులు ఎవరైతే భూమ్మీద శాశ్వతంగా ఉండలేరు కదా,మరి ఎందుకు మతాల మీద మనుషులను చంపుతున్నారు ఇది సరైనది కాదు,ఇకనైనా ఒకరిని ఒకరు ప్రేమిస్తూ దేశ అభివృద్ధి కి పాటుపడాలని భావి తరాలకు మనం అందరం మంచి నీ అందించినట్లు అవుతుందని డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భూమి లేని నిరుపేదలకు 3ఎకరాలు భూమి ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ యూనియన్ డిమాండ్ - గత ప్రభుత్వంలో భూమి ఇవ్వలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నిరుపేదలకు సహాయం చేయాలి





**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) మార్చ్ 29:** ఐజ మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు డిమాండ్లతో ర్యాలీ మరియు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది వేల నిర్వహించిన అనంతరం తహసిల్దార్ కు తమ యొక్క డిమాండ్ల పత్రమును అందించిన అనంతరం గద్వాల జిల్లా వ్యవసాయ యూనియన్ మహిళ లావణ్య మాట్లాడుతూ,, భూములేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది అయితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నిరుపేదలకు మూడు ఎకరాల భూమి ఇచ్చి సహాయం చేయాలని వ్యవసాయ కూలీల పోరాటం దినం సందర్భంగా తెలపడం జరిగింది. ఐజ మండల చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన మహిళ కులీలు ఎదుర్కొంటున్న పలు సమసయలపై చర్చించడం జరిగింది. మహిళా చట్టాలు కాగితాలకు ఉపన్యాసాలకు పరిమితం చేయకుండా పటిష్టంగా నిబద్ధతతో అమలు చేసినప్పుడే మహిళా హక్కులు సాధ్యమవుతుంది మరియు ముఖ్యగా గ్రామీణ మహిళలకు ఆహార భద్ర తా,ఆరోగ్యా భద్రత పూరిస్థాయిలో సమకూరినప్పునాడే పై సమస్యలన్నీ పరిష్కారం అయితది అనడం జరిగింది,ఐజ మండలం తాహీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఇచ్చిన డిమాండ్ల పత్రంను చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో జి,నరసింహులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి 54 మంది కూలీలు మరియు గ్రామీణ ఉపాధి పథకము ఏపీఓ లాలు నాయక్, మండల అభివృద్ధి అధికారి వెంకటయ్య,ఐజ మండల టివివియూ అధ్యక్షురాలు గోవిందమ్మ గ్రామ సంఘం లీడర్లు జయమ్మ,ప్రశాంతి రజిత, వివిధ గ్రామ సంఘాల సభ్యులు ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే మహిళ కూలీలు శివరాజు, ఏసన్న, ఉరుకుందచారి, మద్దిలేటి తదితరులు హాజరు కావడం జరిగింది.

## ఆర్థిక సాయం అందజేత

**అడ్డాకుల. మార్చి 29 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన హరిజన్ సాయిలు అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతుని కుటుంబ సభ్యులకు శనివారం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, మాదిగ వెంకటయ్య, మాదిగ కర్రెన్న, మాదిగ తిమ్మన్న, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అడ్డాకులలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అడ్డాకుల. మార్చి 29 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అడ్డాకుల మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ జనార్ధన్, మండల పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, రామ్మూర్తి, నరేష్, మల్లికార్జున్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు



**కల్వకుర్తి, మార్చ్ 29 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన మధు అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి 2006/2007 బ్యాచ్ కు చెందిన తోటి మిత్రులందరు కలిసి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని తక్షణమే 27 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరమని వారి మరణం మాకు తీరని లోటని వారు తెలిపారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

**కల్వకుర్తి,మార్చ్ 29 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో నిన్న మధ్యాహ్నం అనారోగ్యంతో సేవకుల మధు మరణించడం జరిగింది. మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుడి కుటు ంబాన్ని పరమార్శించి మృతుడి తల్లి అలివేల కు 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్ , మాజీ కో ఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమల్ల శ్రీశైలం, డొక్క జంగయ్య, మొక్తాల బాల్, జంగయ్య, చిక్కొండ శ్రీశైలం, ఎముక మహేష్, ఎముక శ్రీహరి, శివ సాయి, గోపాల్, పరమేష్, కట్ట రమేష్, జంగయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల రహదారులకు మరమత్తులు

- మెరుగు పడనున్న రవాణా సౌకర్యం - రూ. 11.44కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- నిధుల మంజూరికి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి ప్రత్యేక చొరవ



**వనపర్తి ప్రతినిధి, మార్చి 29(ప్రజా జ్యోతి):** గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనున్నది. అద్దంలాంటి రోడ్లతో కళకళ లాడనున్నాయి. త్వరలో రవాణా, ప్రయాణ కష్టాలు తీరానున్నాయి. వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 11.44కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన రహదారుల పనులు త్వరలో మొదలు కానున్నాయి. వనపర్తి నియోజకవర్గంలోని ఖిల్లా ఘణపురం నుంచి మహ్మద్దూస్సేన్ పల్లి గ్రామానికి రహదారి నిర్మాణానికి రూ. 1కోటి మంజూరు చేసింది. ఆలాగే పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారి నుంచి వయా గట్లఖానాపురం సోళీపురం వరకు రూ. 2.51 కోట్లు,గోపాల్పేట మండలం ప్రధాన రోడ్డు నుంచి వయా పొలికెపహాడ్ రోడ్డు వరకు రూ.1.51 కోట్లు మంజూరు,చిట్యాల గ్రామం నుంచి చిట్యాల తండా వరకు రూ.92 లక్షలు చేయగా,రేవల్లి మండలం నాగపూర్ లూప్ రోడ్ నుంచి నాగపూర్ వరకు రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. ఖిల్లా గణపురం ఆర్అండ్ బి రోడ్డు నుంచి వయా సోళీపూర్, ఉప్పరపల్లి, సురాయపల్లి, జగ్గయ్యపల్లి, సుంకరయ్య పల్లి, కందూరు వరకు రూ.1.50 కోట్లు,ఖిల్లా ఘనపురం మండలం సూరాయపల్లి బ్రాంచ్ రోడ్ నుంచి సూరాయపల్లి గ్రామం వరకు రూ.80 లక్షలు మంజూరు చేసింది. వనపర్తి నుంచి పెబ్బేరు రోడ్డుకు రూ. 70 లక్షలు,వనపర్తి నుంచి వయా చిట్యాల బుద్ధారం రోడ్డు వరకు రూ. 30 లక్షలు,గోపాల్పేట నాగర్కర్నూల్ వయా పొలికేపహాడ్ రోడ్డుకు రూ. 70 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి పనులు వెంటనే ప్రారంభమవుతాయని ఆయా గ్రామాల మధ్యన ఈ రహదారుల మరమత్తుతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే వివరించారు. రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి. ఎనుముల రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ,రోడ్లు భవనాల శాఖ మంత్రి .కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి. సీతక్క , జిల్లా మంత్రి.జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలకు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక అక్రమ దందాకు అధికారులే వాత్తాసు పలికితే ఎలా?

- ప్రశ్నిస్తున్న మండల ప్రజలు - అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 30 టిప్పర్లను అడ్డుకున్న బీఆర్ఎస్ బీజేపీ పార్టీ నాయకులు



**జడ్చర్ల మార్చి 29 (ప్రజాజ్యోతి)** నియోజకవర్గంలోనీ మిడ్జిల్ మండల పరిధిలో అయ్యావారిపల్లి దుందుభి వాగు వద్ద జిల్లా అధికారులు సీజ్ చేసిన ఇసుక డంప్ ను శనివారం ఇసుకసురులు అధికారతో కలిసి అక్రమ తరలింపుకు తెర లేపారు. గతంలో గ్రామస్తులు అందరు ఏకమై ఇసుక డంపును తరలించకుండా అడ్డుకున్న నేడు అధికారులే దగ్గరుండి ఇసుక తరలింపును చేపడుతుండడంతో గ్రామస్తులు వాగు పరివాహక రైతులు అధికారుల తీరును తప్పుపడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు ప్రతిపక్ష పార్టీలైన టిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులతో కలిసి సుమారు అక్రమ తరలింపు చేస్తున్న 30 టిప్పర్లను అడ్డుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆదేశాలు బేఖా తరవుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని దుందుభి వాగులో చెక్ డ్యాములు నిర్మించి నీటిని ఒడిసి పట్టేందుకు లక్షల రూపాయలు వెచ్చించి చెక్ డ్యాములు నిర్మాణాలు చేసిన అక్రమా ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి మిడ్జిల్ మండల పరిధిలోని అయ్యావారిపల్లి గ్రామంలో స్థానిక తాసిల్దార్ రాజు అనుమతుల పేరు చెప్పి ఇసుక అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ బీజేపీ నాయకులు గ్రామ ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను మండల పరిధిలోని రాణిపేట గ్రామంలో కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై రైతులతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ బీజేపీ నాయకులు అడ్డుకున్నారు అనంతరం ధర్నా కార్యక్రమం చేపట్టారు వెంటనే అక్రమాలకు పాల్పడుతున్న స్థానిక తహసిల్దార్ రాజును సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ సీసీ రోడ్డులకు అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు అయ్యావారిపల్లి గ్రామ రైతులను తాసిల్దార్ రాజు బూరిడి కొట్టించాడని బిజెపి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు వెంటనే అక్రమాలకు పాల్పడుతున్న స్థానిక తహసీల్దారును సస్పెండ్ చేయాలని వారు జిల్లా అధికారులను కోరుతున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ భీమ్ రాజు నవీన్ చారి ప్రతాప్ రెడ్డి జంగారెడ్డి తో పాటు పలు గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రామప్పలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించిన బిట్స్ విద్యాసంస్థ




**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి విద్యార్థినీ,విద్యార్థులకు ముందస్తు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందస్తు ఉగాది సంబరాల్లో భాగంగా బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ములుగు ప్రధానోపాధ్యాయుడు కొలగాని రజనీకాంత్ మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం,ఆరు రుచుల కలయికతో ఏర్పడే ఉగాది పచ్చడి యొక్క విశిష్టతను వివరించారు.రాబోయే తెలుగు విశ్వావసు సంవత్సరంలో మన పాఠశాల చక్కని విద్యా ప్రణాళికలతో ముందుకు సాగుతుందని వివరించారు. అనంతరం వెంకటాపూర్ మండలకేంద్రంలోని యునెస్కో గుర్తింపు పొందిన ప్రాచీన కట్టడం రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని విద్యార్థులతో సహా సందర్శించారు. బాలాజీ విద్యార్థులకు గైడ్ వెంకటేష్ కాకతీయులు నిర్మించిన శిల్ప సౌందర్యం రామప్ప దేవాలయం ఆవశ్యకతను వివరించారు. గణపతి దేవుని సేనాలోని రేచర్ల రుద్రుడు ఈ ఆలయాన్ని కట్టాడని,ఈ ఆలయంలోని శిల్పాలకు ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, పూర్ణేందర్,జగదీష్,రాకేష్ శర్మ,రంజిత్ రెడ్డి,రాజేష్, అనూష,సునీత,రమ్య, సింధుజ,వైష్ణవి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీజర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబానికి అండగా నిలుస్తాం...

**- నివాళులు అర్పించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్టలు...**

**- అంతిమ సంస్కారాల కోసం సహాయంగా రూ.6వేలు అందజేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండలశాఖ..**



**గార్ల, మార్చి 29(ప్రజా జ్యోతి) :** గార్ల మండల నివాసి యాకూబ్ జాని అనేక సంవత్సరాలపాటు జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగి, ఇటీవల వివిధ కారణాలతో వృత్తికి దూరంగా ఉంటున్న జర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబానికి అండగా ఉంటామని టియుడబ్ల్యూజే (ఐజెయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో గతంలో ఓ ప్రముఖ పత్రికలో జర్నలిస్ట్ గా పనిచేసిన యాకూబ్ జాని మృతిచెందగా శనివారం గార్లకు వెళ్లి ఆయన మృతదేహం వద్ద టియుడబ్ల్యూజే(ఐజేయు) బాధ్యులు, స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి శ్రీనివాస్ నివాళులు అర్పించి,జ కుటుంబసభ్యులను పరామర్శించారు. జర్నలిస్ట్ గా అనేక సంవత్సరాలు పనిచేసినప్పటికీ పేదరికంతో ఇబ్బంది పడుతున్న యాకూబ్ జాని కుటుంబానికి అంత్యక్రియల కోసం అత్యవసరసహాయంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండలశాఖ పక్షాన రూ.6వేల రూపాయలను జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ద్వారా అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబ పరిస్థితిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకవెల్తామని, ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయం అందేలా చూస్తామన్నారు. స్వంత ఇల్లు కూడా లేని పరిస్థితిలో యాకూబ్ జాని కుటుంబం ఉండడం బాధాకరమని పక్కా గృహం, పెన్షన్ సౌకర్యం అందేలా ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కలిసి కోరుతామని జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండల అధ్యక్షులు నేలం శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి రూపన్ శంకర్, కోశాధికారి శ్రీకాంత్, యూనియన్ జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, షేక్ బుడాన్, తోడేటి రాము, మండలం యూనియన్ బాధ్యులు, జర్నలిస్ట్ లు, సిపిఎం జిల్లా కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, నామా సైదులు వివిధ రాజకీయపక్షాల, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## నవ చైతన్య హై స్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు



**టేకుమట్ల మార్చి 28 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని వెలిశాల గ్రామంలోని నవ చైతన్య హై స్కూల్ లో శనివారం రోజున ముందస్తు విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకోన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ మధు కరస్పాండెంట్ కారుకూరి నారాయణ మాట్లాడుతూ ఆరు రుచుల కలయికనే ఉగాది పచ్చడి ఈ ఉగాది పచ్చడిలో ఉన్నటువంటి ఆరు రుచులు కలిసి ఎలా ఉన్నాయో మనిషి యొక్క జీవితం కూడా కష్టసుఖాలఆనందాలతో ఇమిడి ఉన్నది కావున కష్టాన్ని సుఖాన్ని ఆనందాన్ని సమదృష్టితో స్వీకరించి కష్టాలను ఎదుర్కొని ఉన్నతమైన స్థానం లోకి వెళ్లాలనిఅన్నారు. అదేవిధంగా ఒక్కొక్క రుచికిగలప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ శ్లోకం

“శతాయు వజ్ర దేహాయ
సర్వ సంపత్ కరాయచ !
సర్వారిష్ఠ వినాశయ
నింబకం దళభక్షణం !! చదివించిఉగాది పచ్చడిని విద్యార్థులకు అందించారు. ఈ ఉగాది పచ్చడిని విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మమేకమై ఆనందోత్సాహంతో సేవించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు విశ్వ రూపేష్,వివేక్, శివరిత్విక్,కృతన్, సద్విన్,వరుణ్ తేజ్, అరవింద్‌లు పంచకట్టుకొని అయ్యగార్ల వేషధారణతో వచ్చి పంచాంగ శ్రవణం చేసి అందర్నీ ఆకట్టుకున్నారు.ముందస్తుగా జరుపుకున్న ఉగాది వేడుకలలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, సుమలత, ప్రియాంక, గీతారాణి, నితీష, చైతన్య, మౌనిక, రామ్మూర్తి, స్వరూప, అనూషలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర





**భూపాలపల్లి బ్యూరో మార్చి 29 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులు నియామకం చేసామని వారిలో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలో 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గత నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ ఈనెలాఖరు వరకు నిర్వహించుకునేలా అవకాశం కల్పించినట్టు తెలిపారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు.ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి ద్వారా కుటుంబం ఆర్థికాభివృద్ధి. జరుగుతుందని, తద్వారా తమ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను అందిస్తుందని అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సృష్టికర్త అమ్మ అయితే, సృష్టించినదీ అమ్మే అని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు అంగన్వాడీ సిబ్బంది కోలాటం, నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా మహిళా శిశు, వయోవృద్ధుల, దివ్యాంగ్గుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బీసీ, ఎస్సీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారులు శైలజ, సునీత, కుసుమకుమారి, ఆర్డీఓ రవి, మహదేవపూర్ సిడిపిఓ రాధిక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలి

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటనిలబెట్టుకోవాలి**
- **జిల్లా అధ్యక్షులు కొంద్ర కుమార్,ఉమ్మడివరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి రమేష్ చంద్ర గడ్డం**

**టేకుమట్ల మార్చి 29 ప్రజాజ్యోతి న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కళాకారులసమావేశంలో జిల్లా అధ్యక్షులు కొంద్ర కుమార్,ఉమ్మడివరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి రమేష్ చంద్ర గడ్డం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ఉద్యమ కళాకారులు కాలికి గజ్జ కట్టి,భుజాన గొంగడేసి,రాత్రనకా పగలనకాఅనేకధూంధాంలలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నిధులు నియామకాలు ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఉద్యమంలో ఉద్రుతలుగించి తెలంగాణ రాష్టం సాదించుకోవడం జరిగింది. కాని ఉద్యమ కళాకారులకుఅన్యాయం జరిగింది గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథిలో 550 ఉద్యోగాలు కల్పించి అందులో అరులుకానీకళాకారులకుఉద్యోగాలుఇచ్చారు.నిజమైన కళాకారులకు అన్యాయం జరిగింది, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మరియు ఇప్పుడు ఉన్నప్రభుత్వంలో ఎన్నోదఫాలుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల దగ్గరకు తిరిగి మాగోడునువినిపించిన



ఫలితంశూన్యం, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాకళాకారులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, ఇప్పుడున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచారు. కాని ఏడాదిన్నర గడచిన ఇప్పటివరకు ఎలాంటి ఊసే లేదు, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకోని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగకళాకారులకు సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు కల్పించాలని కళాకార్లకు న్యాయం జరగకపోతే ముందు ముందు ఉద్యమ ప్రణాళిక భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల సంఘం కోశాధికారి శేగ్గం శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు జన్నే యుగెంధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, రమేష్, దేవేందర్,పుల్యాలనరేష్, శ్రీపతి రామ్,కట్ల శీను,వేణు,దివాకర్, తిరుపతి,రాజు నాయక్,రత్నాకర్, శంకర్,బాలు,సరస్వతి, సమ్మయ్య,లక్ష్మణ్, నరేష్,సతీష్,అనిల్ తదితరులు పాలుగోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలు

**అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**





**నర్సంపేట/మార్చి 28/ప్రజాజ్యోతి :** నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశా లలో స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య హాజరయ్యారు. జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల నివేదికను సీనియర్ ఉపాధ్యాయులు జీ.కిరణ్ సమర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తెలంగాణ జాగృతి కళాకారులు నెల్లుట్ల సుమన్ టీం కల్చరల్, ఫోక్, సినిమా సాంగ్స్‌తో కార్యక్రమాన్ని రసవత్తరంగా కొనసాగించారు. మిమిక్రీ ఆర్టిస్ట్ బొమ్మ శ్రీనివాస్ మిమిక్రీతో ఆకట్టుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇటుకాలపల్లి జెడ్పిఎస్ఎస్ పాఠశాల పీ.ఎం శ్రీ పథకంలో ఎన్నిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సారయ్య సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన చేస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. జెడ్పి ఎస్ఎస్ ఇటుకాలపల్లి పాఠశాల మొదటి బ్యాచ్ టాపర్ నాంపల్లి మురళీధర్ పాఠశాలతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ఇరవై ఏండ్ల కిందట ప్రభుత్వ పాఠశాల వసతులతో పోల్చితే ప్రస్తుతం చాలా మెరుగైనట్లు తెలిపారు. అప్పట్లో సిబ్బంది కొరతతో ఒక టీచర్ రెండు సబ్జెక్ట్స్ చెప్పే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నిష్ణాతులైన బోధన సిబ్బంది ఉన్నట్లు గుర్తు చేశారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల వంటి పలు పథకాలతో పాఠశాల స్వరూపం మారిపోయిందన్నారు. తరగతి గదుల్లో నూతన బెంచీలు, కంప్యూటర్ ల్యాబ్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సహా పలు మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మహేశ్వరి, కొన్కటి. గణేష్ (స్థల దాత), మేర్లు, శ్రీనివాస్, సున్నపు.కొమ్మాలు, కట్ల, సుధాకర్, భూక్య, వీరన్న, జమాండ్ల, చంద్రమౌళి, తాళ్ళ పెల్లి, అశోక్, బోరగాని కృష్ణ, బొడిగే వినయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మంగ్య, శ్రీనివాస్, డీ. రవీందర్, హర్ష్య, కిరణ్, ఏ. రవీందర్, కల్పనాదేవి, నాజ్ ఫాతిమీ, డానియల్ పాల్, సుధాకర్, ప్రతాప్, రఘుపతి, ప్రభాకర్, వెంకటయ్య, ఆండాళు, అరుణ, చందన, శ్రీలత, శ్రీనివాస్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ రిడిజైన్‌పై న్యాయ విచారణ జరిపించాలి

**ఇల్లందు మానుకోట డోర్నకల్ నియోజకవర్గాలకు సీతారామ ఇవ్వాలి**



**గార్ల,మార్చి 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ విద్యావంతుల వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్ సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన భారీ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు సాగు, తాగునీరు ఇవ్వాలని తెలంగాణ విద్యావంతుల వేదిక నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. గార్ల మండలం శుక్రవారం నాడు గార్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో జరిగిన అవినీతి అక్రమాలపై తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు పార్టీల, ప్రజాసంఘాల నేతలు పాల్గొని ప్రసంగిస్తూ 2016లో రోల్లపాడులో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో ప్రతిపాదిత ప్రాజెక్టు నమూనా మొత్తాన్ని మార్చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతాలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాను మార్చేసి రీడిజన్ పేరుతో సీతారామ ప్రాజెక్టు ద్వారా వస్తున్న గోదావరి జలాలను నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్నటువంటి పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు తరలించకపోవడం అన్యాయం, అక్రమమని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఉమ్మడి సరిహద్దుగా ఉన్న ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతాలకు త్రాగు సాగునీరు అందించేందుకు గత ప్రభుత్వంలో రోళ్ళపాడు వద్ద సీతారామ ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేయగా ఆ ప్రాజెక్టు నమూనాను పూర్తిగా మార్చేసి పుష్కలంగా పంటలు పండుతున్న ప్రాంతాలకు గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా తరలిస్తూ ఇల్లందు ఏజెన్సీ ప్రాంతాలకు చుక్క నీరు ఇవ్వకుండా అన్యాయం చేయడం తగదన్నారు. సీతారామ ప్రాజెక్టు అసలు ప్రతిపాదనను మార్చేసి అవినీతి అక్రమాలకు పాల్పడి నీళ్లను తరలించకపోతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రివర్గం నుండి తొలగించాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ తో జరిగిన అవినీతి అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జర్జితో న్యాయవిచాలన జరిపించాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016లో శంకుస్థాపన చేసిన రోల్లపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల ప్రజలకు త్రాగు సాగునీరు అందించాలని లేనియెడల అన్ని రాజకీయ పార్టీలతో ప్రజాసంఘాలతో కుల సంఘాలతో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టే బోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందుకనూరి శ్రీనివాస్, టిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి గూగులోతు సక్రు, సిపిఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, టిడిపి మండల నాయకులు కత్తి సత్యం, రంగరాజు శివాజీ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అలువాల రామకృష్ణ, రాంపురం మాజీ సర్పంచ్ భానోత్ రవి, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు దూడపంగు శ్రీనివాస్, కళాకారులు ఇమ్మడి వెంకన్న, ఎస్ నాగరాజు, ఎమ్మార్పీ ఎస్ నాయకులు దేశపాక మురళి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మంత్రి పదవికి అరతలో ప్రధముడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**- మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి**

**- ఎమ్మెల్యే దొంతిని మంత్రి పదవితో గౌరవించాలి**



**చెన్నారావుపేట మార్చి 29(ప్రజా జ్యోతి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు, రాజకీయ నిబద్ధతకు నిదర్శనమైన వ్యక్తి, మంత్రి పదవీకి అరతలో ప్రధముడైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవీ ఇచ్చి గౌరవించాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా వున్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకునికి మొదటగా ప్రాధాన్యత నివ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం దొంతి మాధవరెడ్డి 40 ఏళ్లుగా చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించి మంత్రి పదవీని కట్టబెట్టాలన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమీనాబాద్ గ్రామ సర్పంచ్ గ తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్, డీసీసీబీ చైర్మన్గా, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన సీనియర్ నాయకుడిని హైకమాండ్ గుర్తించాలన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ లను కోరారు.

## డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి



**టేకుమట్ల మార్చి 28 ప్రజాజ్యోతి న్యూస్ :** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చినా హామీ మేరకు డీలర్లకు క్వింటాలో 300 రూపాయలు కమిషన్ మరియు 5000 గౌరవ వేతనం ఇవ్వాలని శనివారం మండల వ్యాప్తంగా ఉన్న డీలర్లు తహసిల్దార్ కు వినతి పత్రంఅందజేశారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న డీలర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీలర్ల కోసం మెనీఫెస్టోలో పెట్టిన హామీని నెరవేర్చాలని డీలర్లను అన్ని రకాలుగా ఆదుకోవాలని గోదాం నుండి రేషన్ షాప్ లకు వచ్చే బియ్యం బస్తా లలోఎటువంటి తరుగు లేకుండా గన్నీ సంచి బరువుతో షాప్ లకు పంపిణీ చేయాలనీ కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు రాలుతోట పద్మ, నేరెళ్ల స్వప్నరామకృష్ణ, ఆనం దపులావణ్య రాజు, సుంకర ప్రసన్నారాణి శ్రీనివాసరావు, నన్నపు శంకరమ్మ, నాగుల స్వరూప, వంగసరిత, కాసర్ల సరళ, గురజాల సుజాత మలహాల్ రావు, కొంద్రరవి, జంగంపెల్లి శారదా రాయమల్లు,ఆకునూరి ఓదెలు, శేషాద్రి తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వర్ధన్నపేట మార్చి 29( ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాల సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వర్ధన్నపేట నియోజకవర్గ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చాడ మరియా సురేఖ ఆవిష్కరించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ మరియా సురేఖ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది అన్నారు. మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలలో చైతన్యవంతం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు. ఎంతోమంది రాజకీయ చైతన్యంతో ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యే ఎంపీలుగా పని చేసే అవకాశం తెలుగుదేశం ద్వారా లభించింది అన్నారు. ప్రజలు టిడిపిని తెలంగాణలో ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.;;ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వానజ సెల్ అధ్యక్షులు ఎలగందుల రవీందర్ గుప్తా డివిజన్ అధ్యక్షులు కటకం కుమార్ స్వామి, వర్ధన్నపేట మండల నాయకులు మునుకుంట్ల దేవేందర్, అయినవోలు మండల నాయకులు ఆరూరి కుమార్ స్వామి, వర్ధన్నపేట మండల నాయకులు బంక సందీప్, చాడ కరుణాకర్, రమేష్, సృజిత్, ఏలియా, కంచర్ల బాబు, వేణు, ఎండి అఫ్జల్, కుమార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ సహకార సంఘం 70వ వార్షికోత్సవం

**• సంవత్సరంలోపు వడ్డీ చెల్లిస్తే 40 శాతం దీర్ఘకాలిక రుణాలు క్రాప్ లోన్‌కు రాయితీ.**

**• ప్రకటించిన చైర్మన్ మురారి రవి**



**చెన్నారావుపేట మార్చి 29 ప్రజా జ్యోతి :** చెన్నారావుపేట మండలం లోని అమీనాబాద్ సహకార సంఘం లో అప్పులు తీసుకున్న రైతులు సంవత్సరంలోపు వడ్డీ చెల్లిస్తే 70 పైసల వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని లేదంటే అదనంగా 50 పైసల వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని వన్ సైడ్ సెటిల్మెంట్ కింద 100 కి 40 శాతం తీసేసి 60 శాతం కట్టాలని 70వ వార్షిక మహాసభలో చైర్మన్ మురారి రవి తెలిపారు. శనివారం నాడు జరిగిన 70వ వార్షిక సభ సమావేశము లో సహకార సంఘం యొక్క జమలు ఖర్చులు చెల్లింపులు చదివి వినిపించిన సంఘం సీఈవో పులి రమేష్.అనంతరం రైతుల అభిప్రాయాలను తెలపాలని చెప్పాగా అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దనబోయిన రమేష్ లేచి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి గాను నూతన సభ్యత్వాలు తీసుకోవాలని కోరగా దానికి చైర్మన్ లేచి సభలో తీర్మానం ప్రవేశపెట్టగా అందరూ చప్పట్లతో ఆమోదించారు.అనంతరం రైతులు కొందరు లేచి మాట్లాడుతూ సంఘంలో నూతన సభ్యులకు కూడా అప్పులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. దానికి చైర్మన్ మురారి రవి మాట్లాడుతూ ఈ సంఘ పరిధిలో 20 గ్రామపంచాయతీలు మరియు అనుబంధ గ్రామాల మొత్తం సభ్యుల సంఖ్య 8271 ఉండగా సంఘంలో 1352 మంది రైతులు అప్పు పొందినారని మిగతా నూతన రైతులకు అప్పులు పొందాలంటే సంఘం యొక్క లావాదేవులు సరిగా నడిచేలా రైతులందరూ సహకరించాలని సంవత్సరం ఎళ్లకముందే వడ్డీలు చెల్లిస్తే మిగతా రైతులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సిద్ధమని వారు తెలిపారని అన్నారు.అందుకు అప్పులు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి వారికి వడ్డీ రాయితీ కలిగేలా చూసుకొని మిగతా రైతులకు కూడా అప్పులు ఇచ్చే విధంగా సహకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య ,డైరెక్టర్లు బండి స్వరూప, భూక్య హుస్సేన్, మాదాపూర్ నరసయ్య, అనుముల ఏకాంతం,దొంతర బోయిన కొమ్మాలు,అలవాల శాంతమ్మ ,మొగిలి వెంకట్ రెడ్డి,గడ్డాల స్వరూప,ముసుకు ఐలయ్య, అనుముల రవి, మల్లాడి వీరారెడ్డి సీఈవో పులి రమేష్ స్టాఫ్ అసిస్టెంట్స్ నార్లపురపు ఎల్లయ్య ,పరికి అశోక్ సేల్స్ మెన్ కుళ్ళ ప్రవీణ్ కుమార్ మరియు 20 గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

నాంపల్లి, మార్చి,29(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పెద్దాపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో జరుగుతున్న పది పరీక్షల కేంద్రాన్ని శనివారం ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష సెంటర్లో దాదాపు 45నిమిషాల పాటు పరీక్షల



పనితీరును పరిశీలించారు.ఏప్రిల్ 2న జరిగే సాంఘిక శాస్త్రం పరీక్ష సజావుగా నిర్వహించేటట్లు చూడాలన్నారు. శనివారం బయలాజికల్ సైన్స్ పరీక్షకు 99.09శాతం విద్యార్థులు హాజరైనట్లు నాంపల్లి మండల విద్యాధికారి కే మల్లికార్జునరావు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఆయా సెంటర్లో చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

భువనగిరి,రూరల్ మార్చ్ 29(ప్రజాజ్యోతి):
భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సేవలకు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.శనివారం భువనగిరి మండలం ఆకుతోట బావితండా గిరిజనగ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కెతావత్ రాకేష్, అదే గ్రామ పంచాయతీ పరిధిలోని కాండ్ల కుంట తండాకు చెందిన గుగులోతు ఉపేందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ





రాష్ట్ర నాయకుడు,నాగిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ వారి కుటుం బాలకు ఆర్థిక సాయాన్ని అందించి అండగా నిలిచారు. ఇటీవల ఆకుతోట బావితండా గ్రామానికి చెందిన కెతావత్ పాండు బుజ్జి మ్మ దంపతుల చిన్న కుమారుడు రాకేష్ అగ్ని ప్రమాదంలో గాయం కావడంతో, అతనికి ఆర్థిక సహాయం కింద రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాండ్ల కుంటతండాకు చెందిన గుగు లోతు లింగ్య కుమారుడు గుగులోతు ఉపేందర్ మృతి చెందారు.విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్,గౌడ్ పదివేల రూ,ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కెతావత్ ఉమ్లా నాయక్,గుగులోతు తిరుపతి నాయక్,గుగులోతు లచ్చిరాం నాయక్,మెగావత్ హన్మ, నరసింహ,బానోతు రామ చందర్,ధరావత్ మంగ్త గుండాల సత్యనారాయణ బిచ్చ,బాలు,లాలు వెంకట య్య,నరసింహ,రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి , మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ నజీర్ డిమాండ్

కోదాడ టౌన్, మార్చి 29 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి, మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ పట్టణ ముస్లిం మైనార్టీ ఉ



పాధ్యాయులు షేక్ నజీర్ ,డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందిన మహిళా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి, మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ఉన్న ఏకైక మహిళా ఎమ్మెల్యే అని అలాగే ఎటువంటి అవినీతి ఆరోపణలు లేనటువంటి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి , అని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బీసీ బిల్లు ఆమోదం కోసం చేపట్టే 'చలో ఢిల్లీ ' గోడపత్రికల విడుదల

మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో ఆమోదించిన బీసీ బిల్లును యధావిధిగా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వంఆమోదించి చట్టం చేయాలని డిమాండ్ తో ఏప్రిల్ రెండవ తారీఖున చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను శనివారం పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వంపై బీసీలు ఒత్తిడి పెంచడానికి ఏప్రిల్ రెండో తేదీన వేలాది మందితో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరు గర్జన పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.దేశ వ్యాప్తం గా జనగణన లో కుల గణ న చేపట్టాలని, తెలంగాణ అసెంబ్లీలో విద్యా ఉద్యో గాల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం పెంచుతూ చట్టం చేశారని అన్నారు. ఈ 42 శాతం కేంద్రం అమలు చేయాలని డిమాండ్ తో చరిత్రలో ఎన్నడూ చేయని విదంగా ప్రత్యేక రైలులో రాజకీయా లకు అతీతంగా అన్ని కులాల నుంచి ఢిల్లీకి తరలి వెళ్లి చరిత్ర సృష్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుకొమ్ము శ్రీనివాస్ గుండెబోయిననాగేశ్వరరావుయాదవ్ ఎర్రబెల్లి దుర్గయ్య,ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాదుగుల శ్రీనివాస్, పి.వి నాయుడు,నక్క నాగరాజు దోనేటి శేఖర్, కవిత తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుంది

### సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది
### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, మార్చి 29,(ప్రజా జ్యోతి):
రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, ఉగాది పండుగ రోజున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించ తలపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న స్పష్టం చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు దుర్మార్గపు ప్రభుత్వం రాజ్య మేలిందన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం నిర్మించే దిశగా పనిచేస్తుందన్నారు.
దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే ఒక మైలురాయి లాంటిదని వ్యాఖ్యానించారు. ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని, 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో నాలుగు లక్షల 50వేల డబుల్ బెడ్ రూమ్ గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి గ్రామంలో అర్హులైన



నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ లు నిర్మించడమే కాకుండా నిరుద్యోగ యువతను ఆదుకోవడానికి రాజు యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పాలించిన లక్ష రూపాయల రుణమాఫీ రైతులకు చేయలేకపోయిందని,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ చేసి చూపామన్నారు.
గత ప్రభుత్వం రెసిడెన్షియల్ కళాశాలలకు గత ఏడాది మూడు కోట్ల రూపాయలను మాత్రమే వెచ్చించిందని, తమ ప్రభుత్వం ఈ ఏడాది కోసం ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.
ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేరుస్తుంటే పదేళ్లపాటు ప్రజలను మోసగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ప్రజల్లోకి వస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉచిత ప్రయాణం వద్దని ప్రజలకు చెబుతారా? లేదా రెండు లక్షల రుణమాఫీ వద్దని చెబుతారా అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి మందుల సామేల్ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ఎన్నడు లేని విధంగా అనేక నిధులు తీసుకువచ్చి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఎమ్మెల్యే ది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను,మండల సీనియర్ నాయకులు కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య,మంగళపల్లి నాగరాజు, బొడ్డు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- రైతుల సంక్షేమమే పిఎసిఎస్ లక్ష్యం
- రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- రైతులకు అందుబాటులో యూరియా, డీఏపీ
- సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, మార్చి 29,(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనతో పాటు రైతు ప్రభుత్వం కొనసాగుతుందని,రైతుల సంక్షేమానికి, రైతు సేవ సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం చేస్తామని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు లావాదేవీలకు సంబంధించిన లెక్కలను చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ ఆధ్వర్యంలో పాలకవర్గం సొసైటీ ఆర్థిక వనరులు, పంట, దీర్ఘకాలిక రుణబకాయిల వసూళ్లు, మంజూరు తదితర అంశాలపై సమావేశంలో చేర్చించారు. అనంతరం గుడిపాటి సైదులు మాట్లాడుతూ..రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని, సెప్టెంబర్-24 నుంచి మార్చి-25 వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు రూ.8 కోట్ల 17 లక్షల లావాదేవీలు నిర్వహించడం జరిగిందని, రైతులకు రుణమాఫీ కింద రూ.5కోట్ల 30 లక్షలు మాఫీ చేయడం జరిగిందని, 246 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని చైర్మన్ వివరించారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఇప్పటివరకు 10వేల బస్తాల యూరియా అందజేయడం జరిగిందని, 596 బస్తాల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. రైతులకు యూరియా, రుణమాఫీ, రుణాల విషయాల్లో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు




లేకుండా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎండీ.మజీద్, పెండెం యాదగిరి, కాకులారపు బిక్షం రెడ్డి, ఎనగందుల రామచంద్రు, ఈదప్ప, ఎడ్ల ఎల్లయ్య, రేగటి పూలమ్మ, రామనర్సమ్మ, సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో మార్పులు

**కోదాడలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్**

కోదాడ టౌన్ ,మార్చి 29 (ప్రజా జ్యోతి):
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని, పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ కోదాడ



నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ పార్టీ కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా బయల్దేరి, మునిసిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మరియు ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రంగా థియేటర్, హుజుర్‌నగర్ రోడ్ మీదుగా పార్టీ కార్యాలయం



వరకు మోటార్ సైకిల్ ర్యాలీ కొనసాగింది. అనంతరం కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పనిచేసిన వారిని సన్మానించారు.
తదనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ, పేదలకు రూ.2 కిలో బియ్యం అందించడం, మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం, జనతా వస్త్రాలు, పక్కా భవనాలు అందించడం వంటి కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీ పేదల మనసుల్లో స్థానం సంపాదించిందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం కల్పించడం వంటి అద్భుతమైన సంస్కరణలు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేటి పాలకులు కూడా అమలు చేస్తున్నారంటే, తెలుగుదేశం ప్రవేశపెట్టిన విధానాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేలా ఉండేలా రూపొందించబడ్డాయని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకులు ఎన్టీఆర్, చంద్రబాబు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు జానపనేని కృష్ణా రావు, మొతే మండల మాజీ అధ్యక్షులు దోసపాటి రాములు, గుడిపూడి వెంకటరమణ, వేమూరి సురేష్, అమరావరపు శ్రీమన్నారాయణ, గద్దె వెంకటేశ్వర్ రావు, గోపిదేశి వివేకానంద, డా. పూర్ణ శంకర్, చల్ల గురవయ్య, గౌని శ్రీనివాసగౌడ్, వసంతకుమార్, వేమూరి నరసింహారావు, భగత్, తాళ్లపాక బాబు, నాగరాజు, పుల్లారావు, మరీదు ఉపేందర్, భాస్కర్, సైదులు, కొవ్వూరి ఓబయ్య, ఉపేందర్, శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణలో తెదేపాకు పూర్వ వైభవం రావడం ఖాయం
### టిడిపి మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు

కోదాడ టౌన్, మార్చి 29 (ప్రజా జ్యోతి):
తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని తెదేపా మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు





అన్నారు. శనివారం తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు పార్టీలో పెద్దపీట వేశారని తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయని పేద ప్రజల దేవుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి భయ్యా నారాయణ, కోడె వాసు,గుల్లపల్లి సురేష్, దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, కొల్లు సత్యనారాయణ, గుండు నాగేశ్వరరావు చాపల శ్రీనివాసరావు, పిట్టల శోభన్ బాబు, కొల్లు నరసయ్య, గుండు నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టి డి పి 43వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):
తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బంటు వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సాగర్ రోడ్డులోని నంద మూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసికార్యకర్తలు,తెలుగుదేశం కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ 43 సంవత్సరాల క్రితం తెలుగువాడి ఆత్మ గౌరవం కోసం పార్టీని స్థాపించి 9 నెలల్లో ముఖ్య మంత్రిగా అధికారం చేపట్టి అనేక అద్భుతాలు సృష్టించి జాతీయ స్థాయిలో తెలుగువాడి సత్తా చూపిన ఎన్ టి ఆర్ స్ఫూర్తిగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల రాజకీయ అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడిన పార్టీ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో తెలుగు రాష్ట్రాల ప్రజలు, కార్యకర్తల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ట్రస్టు ద్వారాపాటు పడుతున్ననారాభువనేశ్వరి కి ,కార్యకర్తలకు ధీమాగా ఉండి అన్నివేళలా ధైర్యా న్ని స్తున్న నారా లోకేష్ కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టం చేసి తెలంగాణలో బలమైన పార్టీగా తెలుగుదేశాన్ని ముందుకుతీసుకెళ్తామన్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు గర్భిణీ బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పోగుల సైదులు గౌడ్ పట్టణ పార్టీ కన్వీనర్ వద్దేబోయిన శ్రీనివాస్, మైనార్టీ రాష్ట్ర నాయకులు నసీరుద్దీన్ బాబా, మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న డి ఎన్ టి యు సి నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర వాణిజశాల నాయకుడు ఏచూరి అనంతరాములు మచ్చ సైదులు, రావిరాల నాగేందర్, రూపవత్ రమేష్, ప్రభాకర్,శంకర్రావు నవీన్, సజ్జల వెంకటరెడ్డి చెవుల వెంకటేశ్వర్లు, ఇండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బెస్త చంద్రం



**రాజంపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)** నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన యువత దరఖాస్తు చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బెస్త చంద్రం కోరారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ప్రత్యేకంగా రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలవుతున్నదని తెలిపారు. యువత, వారి కుటుంబ సభ్యులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఆరు సూచనలతో ఆర్థిక మద్దతు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు వేల కోట్ల రూపాయల సహాయంతో ఉపాధి అవకాశాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇట్టి అవకా శాన్ని మండలంలోని అర్హులైన నిరుద్యోగ యువతి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు.

## జమిలి ఎన్నికల లక్ష్యంగా బిజెపి ముందడుగు





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** భారతీయ జనతా పార్టీ బీబీపేట మండల శాఖ ఆద్వర్యంలో మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్ అధ్యక్షతన ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ దృష్టి కోణం అంశంపై కార్యాశాల ( వర్క్ శాప్) నిర్వహించడం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా కార్యదర్శి నరసింహా చారి మాట్లాడుతూ దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించే ప్రయత్నంలో మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కొవిధ్ అధ్యక్షతన కమిటీ వేసి జమిలీ ఎన్నికల పై నివేదిక సమర్పించడం జరిగింది. ఒకే సారి దేశంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ఆర్థిక, రాజకీయ మార్పులు తత్యం అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలు జమిలి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయం ప్రకారం జాయింట్ పార్లమెంట్ కమిటీ వేసి న్యాయ సలహాలు ఇతర మార్పులు చేర్పుల అనంతరం రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందుతుందని అన్నారు. ఈ బిల్లుపై ప్రతి పక్షాలు ప్రజలకు లేని పోని అపోహలు కల్పిస్తున్నాయని, కానీ ఈ జమిలి ఎన్నికల వళ్ళ జరిగే లాభాలు ప్రజలకి వివరించడం ప్రతి బీజేపీ కార్యకర్త భాధ్యత అని అన్నారు.

## మద్యం సేవించి.. హత్య చేసి..



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మార్చ్ 29.** బాన్సువాడ మండలం కొల్లూరు శివారులో నాగారం గ్రామానికి చెందిన అమృతం విట్టల్(35) దారుణ హత్యకు గురైన ఘటన శనివారం చోటుచేసుకుంది. సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... శు క్రవారం రాత్రి విట్టల్ ఇద్దరు వ్యక్తులతో కలిసి కొల్లూరు శివారులోని పొలంలో మద్యం సేవించారు. ఇద్దరు వ్యక్తులు పథకం ప్రకారం పైపులతో కొట్టి హత్య చేశారు. మృతదేహాన్ని రోడ్డుపై పడేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. తమ్ముని భార్య అక్రమ సంబంధం పెట్టుకుని హత్య చేయించిందని అన్న సాయిలు ఫిర్యాదు చేశారు. భార్య, మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

## ఢిల్లీలో పాపన్న మహారాజ్ నినాదం మారుమ్రోగాలి

– ఢిల్లీకి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలి – జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** దేశవ్యాప్తంగా ఉన్న గౌడులను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ "పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం"కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్టిట్యూషన్ క్లబ్ లో జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి పట్టణంలోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మనం నిత్యజీవితంలో ఎన్నో ఖర్చులు పెట్టి బర్త్ డే లు, మ్యారేజ్ డే లు, ఫంక్షన్లో నిర్వహించుకుంటాం. ఖర్చుకు భయపడం. అలాగే గౌడ జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన సర్దార్ పాపన్న మహారాజ్ నినాదం ఢిల్లీలో మారుమరోగించడానికి ఖర్చుకు వెనకాడకుండా దేశవ్యాప్తంగా ఉన్న గౌడులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. చాలామంది పాపన్న గురించి మనకెందుకులే అని నిర్లక్ష్య వహించే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పాపన్న లేకుంటే గౌడ సమాజానికి గౌరవం లేదన్నారు. పాపన్న లేకుంటే భవిష్యత్తు లేదన్నారు. పాపన్న మహారాజ్ వారసులమని చెప్పేందుకు గర్వపడాలన్నారు. పాపన్న రక్తం గౌడులలో అనువణువునా ఉప్పొంగాలనీ కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న గౌడులంతా జై పాపన్న మహారాజు అనే నినదిస్తుంటే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గౌడ బిడ్డలు ఆనందంతో నృత్యం చెయ్యాలన్నరు. అటువంటి రోజు కోసం ఈరోజు నుండే మొదటి అడుగు ప్రారంభించలన్నారు. పాపన్న మహారాజ్ మరణించలేదని, దేశవ్యాప్తంగా ఉన్న గౌడుల గుండెల్లో సజీవంగా ఉండేలా చేసే ఈ ప్రయత్నానికి గౌడ బిడ్డలందరూ సహకరించి తండోపతండాలుగా కదిలి ఢిల్లీకి రావాలని జై గౌడ్ ఉద్యమం తరుపున పిలుపు నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్ లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** 2024-25 యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్ల పై గ్రామ అధ్యక్షులు, సబ్ కమిటీ, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లకు ఈ యాసంగి సీజన్ లో 183 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, గతంలో జిల్లాలో 27 కేంద్రాల్లో కొనుగోలు చేసిన మహిళా సంఘాలకు ఈ సారి మరో 156 కేంద్రాలు సంఘాలకు అదనంగా 41 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నాదని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అవసరమైన పరికరాలు క్యాలీపర్స్, టార్పాలిన్, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రం, తదితర పరికరాలతో పాటు కేంద్రంలో త్రాగునీరు, వేసవి దృష్ట్యా నీడ ఏర్పాటు, ఓ.ఆర్.ఎస్. పాకెట్స్, తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సన్న బియ్యం కు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రబీ సీజన్ లో వడగళ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. 17 శాతం తేమ ఉన్న వడ్లను కొనుగిలించేసుకోవచ్చని, దొడ్డు, సన్నం వడ్లను విడివిడిగా పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించాలని, రైతులకు రెండు రోజుల్లో చెల్లింపులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా జిల్లాలోని మహిళలకు ఎక్కువ కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని, పురుషులతో సమానంగా కొనుగోళ్లు చేయాలని తెలిపారు. అంతకుముందు వడ్లు కొనుగోళ్లు, కొలతలు వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మురళీ కృష్ణ, మహిళా సంఘాల అధ్యక్షులు, ఏపిఎం.లు, సి.సి.లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

– ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జబ్బర్ నాయక్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** తెలంగాణ ముఖ్యమంత్రికి మరియు బెల్లయ్య నాయక్ కు గ్రామంలో శనివారం కామారెడ్డి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జబ్బర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడీల ముద్దుబిడ్డ బెల్లయ్య కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గోరుబోలి లంబాడి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ అని గోరు బోలి లంబాడి భాష గౌరవమని తెలంగాణ అసెంబ్లీ చరిత్రత్మక నిర్ణయమని ఇది లంబాడి భాషాభిమానులకు గొప్ప గర్వకారణమని ఈ చరిత్రమాక నిర్ణయాన్ని స్వాగతిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయమని అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి షబ్బీర్ అలీ జూపల్లి కృష్ణారావుకు రాష్ట్ర గిరిజన లంబాడి తరఫున మరియు నియోజకవర్గం తరపున మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆన్లైన్ బెట్టింగ్‌తో యువత జీవితాలు నాశనం

రాజంపేట ఎస్ఐ హెచ్చరిక



**రాజంపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)** ఆన్లైన్ బెట్టింగ్‌లో పాల్గొని ఆర్థిక నష్టాలు చవిచూస్తూ, చివరకు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతపై రాజంపేట ఎస్ఐ పుష్ప రాజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం జరిగిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా యువత బెట్టింగ్ గేమ్‌లకు దూరంగా ఉండాలని, ఆర్థికంగా నష్టపోకుండా చూసుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్‌లలో పాల్గొనే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తును సరైన మార్గంలో నిర్మించుకోవాలని, అక్రమ మార్గాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## సాహస స్ఫూర్తి – పరిశోధన దీప్తి

– జెజెసిపి బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**రామారెడ్డి మార్చ్ 29 (ప్రజా జ్యోతి)** అంతరిక్ష పరిశోధన అనేది సాహసోపేతభరితమైనది. ఏ సూక్ష్మమైన తేడా సంభవించినా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కడు విషమ పరిస్థితులను అధిగమించాల్సి వస్తుంది. భారత మూలాలున్న రెండో అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్ష రంగంలో వైజ్ఞానిక అద్భుతాలు సృష్టించడాన్ని యావత్ ప్రపంచం సగర్విస్తూనే ఉంది. తాను మహిళను అనే భావనని వదిలేసి ఏమాత్రం అధైర్యపడకుండా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఆమె అంతరిక్ష రంగంలో ఆరితేరి భావి అంతరిక్ష పరిశోధకులకు సాహస స్ఫూర్తిదాయకంగా నిలిచారు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. 2024 జూన్ 5 నాడు కేవలం ఎనిమిది రోజుల పరిశోధనల కోసం అంతరిక్షంలోకి వెళ్లిన సునీతా విలియమ్స్ స్వల్ప సాంకేతిక కారణాల వల్ల ఏకంగా 286 రోజులు ఆమె సహచర వ్యోమగాములతో అంతరిక్షంలో ఉండిపోయి అనేక సవాళ్లను అధిగమించి ఈ నెల 18 నాడు సురక్షితంగా భూమికి చేరుకోవడం అంతరిక్ష రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది.

**మూడు సార్లు అంతరిక్షంలోకి..!**

ప్రయాణించి అరుదైన రికార్డ్ సృష్టించిన భారత మూలాలున్న రెండో అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ అమెరికా లోని ఓహియోలో 1965 సెప్టెంబర్ 19 నాడు దీపక్ పాండ్యా, బోనీ పాండ్యా దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండి ఆమె మెండైన ధైర్య సాహసాలు కలిగి ఉన్నారు. సునీతా విలియమ్స్ 1983 లో మేరీల్యాండ్ లోని అమెరికా నావల్ అకాడమీలో ప్రవేశించి 1987 లో భౌతికశాస్త్రంలో పట్టా పొందారు. 1989 లో నేవల్ ఏవియేటర్‌గా యుద్ధ విమానాలు నడపడంలో ఆమె శిక్షణని పొందారు. తర్వాత ఆమె అమెరికా నావికా దళంలో చేరారు. అక్కడ విశేషమైన నైపుణ్యంతో ఆమె ఆరు నెలల్లోనే బేసిక్ డైవింగ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. 1993 లో ఆమె నావల్ టెస్ట్ పైలట్ అయ్యారు. తరువాత ఆమె టెస్ట్ పైలట్ ఇన్‌స్ట్రక్టర్‌గా చేరారు. ఆమె ఇప్పటి వరకు 30 వేర్వేరు రకాల విమానాలపై 2700 గంటలకు పైగా విమానయానం చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.

**సునీతా విలియమ్స్ 1995లో..!**

మెల్‌బోర్న్‌లోని ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్‌లో ఎంఎస్ పూర్తి చేసి 1998 లో జాన్సన్ స్పేస్ సెంటర్‌లో వ్యోమగామి శిక్షణలో చేరారు. సునీతా విలియమ్స్ 2006 డిసెంబర్ 9 నాడు అంతా అంతరిక్ష నౌకలో ప్రయాణించి మొత్తం 195 రోజులకు పైగా అంతరిక్షంలో అనేక పరిశోధనలు చేశారు. ఆమె 2007 లో ఐఎస్‌ఎస్‌లో ట్రెడ్‌మిల్‌పై మారథన్ రన్ చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మారథన్ రన్ చేసిన తొలి వ్యక్తిగానూ సునీతా విలియమ్స్ రికార్డు సృష్టించారు. ఆమె 2012 జూలై 15 నాడు మరోసారి అంతరిక్ష నౌకలో ప్రయాణించారు.

**సునీతా విలియమ్స్ మూడోసారి..!**

తన అంతరిక్ష యాత్రలో భూమి చుట్టూ 4 వేల 576 సార్లు తిరిగారు. మిషన్ సమయంలో విలియమ్స్ 121,347,491 మైళ్ల ప్రయాణించారు. ఆమె 286 రోజులు అంతరిక్షంలో గడిపి భూమి చుట్టూ 4,576 కక్ష్యలను పూర్తి చేశారు. అంటే అంతరిక్షంలో 19 కోట్ల 52 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశారు. మిషన్ అంతటా క్రూ-9 శాస్త్రీయ పరిశోధన, నిర్వహణ కార్యకలాపాలు మరియు సాంకేతిక ప్రదర్శనలకు దోహదపడింది. సునీతా విలియమ్స్ కక్ష్యలో ఉన్న ప్రయోగశాలలో 150 కంటే ఎక్కువ ప్రత్యేకమైన శాస్త్రీయ ప్రయోగాలు మరియు సాంకేతిక ప్రదర్శనల మధ్య 900 గంటలకు పైగా పరిశోధనను పూర్తి చేశారు.

**అంతరిక్షంలో గరిష్ట సమయం గడిపిన మహిళగా..!**

సునీతా విలియమ్స్ సరికొత్త చరిత్రను సృష్టించారు. అత్యధిక సమయం స్పేస్ వాక్ చేసిన మహిళా వ్యోమగామి గాను ఆమె ఘనత వహించారు. ఆమె తన కెరీర్‌లో అంతరిక్షంలో 62 గంటల 9 నిమిషాల అంతరిక్ష నడకల ద్వారా రికార్డు సృష్టించారు. ఎక్కువ సేపు స్పేస్ వాక్ చేసిన వారిలో సునీతా విలియమ్స్ ప్రముఖంగా ఉన్నారు. అంతరిక్ష రంగంలో విశిష్ట పరిశోధనలు నిర్వహిస్తున్న సునీత విలియమ్స్‌ని అనేక జాతీయ మరియు అంతర్జాతీయ పురస్కారాలు వరించాయి. ఏది ఏమైననూ సునీతా విలియమ్స్ అంతరిక్ష పరిశోధనలు భావి అంతరిక్ష పరిశోధకులకు దీప్తిగా వెలుగొందుతాయి అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

## గ్రంథాలయునికి పుస్తక సామాగ్రి అందజేత



**రామారెడ్డి మార్చ్ 29 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని మద్దికుంట మండల పరిషత్ పాఠశాలకు శనివారం యునిమనీ ఫైనాన్స్ సర్వీస్ కంపెనీ సౌజన్యంతో, కామారెడ్డి బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ 25 వేల గ్రంథాలయ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ పుట్టిన ఊరును మరచిపోకుండా స్వగ్రామంలోని పాఠశాలకు తను పనిచేస్తున్న ఫైనాన్షియల్ కంపెనీ ద్వారా పేద విద్యార్థుల చదువు కోసం గ్రంథాలయ సామాగ్రి అందజేసిన , బ్రాంచ్ మేనేజర్ బొమ్మిడీ సంతోష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రీజినల్ మేనేజర్ రాజకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూని మనీ నిర్వహించే స్వచ్ఛంద సేవలో భాగంగా మద్దికుంట పాఠశాలకు అందించడం జరిగిందని, మునుముందు యూనిమని ఆధ్వర్యంలో పేద లకు, ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఆర్ ఎచ్ రాజ్ కుమార్, బిహెచ్ బొమ్మిడి సంతోష్ రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ రాజు, సిబ్బంది రాజేశ్వర్, వీడీసి ఒరగంటి నారాయణ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌కు ఆత్మీయ పదవి వీడ్కోలు

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గత 10 నెలలుగా పనిచేసిన ఆయన మంచి పేరు సంపాదించుకున్నారని, విధులలో నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. నాయకత్వ లక్షణాలు కలిగి, ప్రతి పనిలో తనదైన శైలిలో విధులు నిర్వరించేవారని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగ, సామాజిక సేవల్లో పాల్గొనాలని ఆకాక్షించారు. వీడ్కోలు సమావేశం పాల్గొన్న పలు జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీఓ లు, ఆయన బంధువులు, శ్రేయోభిలాషులు మాట్లాడుతూ, చంద్రుని కైనా మచ్చ ఉంటుంది కావచ్చు గాని, మచ్చ లేకుండా నిర్భయంగా విధులు నిర్వహించేవారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ, సకాలంలో బాధ్యతతో పనులు చేసేవారని, క్రింద స్థాయి ఉద్యోగులకు మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. ఎల్లప్పుడూ మందహాసంతో ఎంతటి పని అయినా అవలీలగా నిర్వర్తించేవారని అభివర్ణించారు. చివరగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తన విధినిర్వహణలో జరిగిన సంఘటనలు, ఉద్యోగ ప్రస్తానం గురించి వివరించారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందానని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో ఎన్నికల నిర్వహణ సమయంలోని వివరాలు, ఆ ప్రాంత ఉద్యోగుల పనితనం గురించి వివరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, బంధువులు ఆయనను శాలువ,మెమొంటోలు, పూల గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత శ్రీనివాస్ రెడ్డి దంపతులకు గజమాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు,జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, ఎంపీడీఓల సంఘం, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, బంధువులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ వల్లే మైనార్టీల అభివృద్ది

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్ధిపేటబీ (ప్రజా జ్యోతి )
కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ముస్లిం మైనారిటీలు గుర్తించబడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ముస్లింల అభివృద్ధి జరిగింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మొన్న మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పినట్లు కాంగ్రెస్ నాయకులు ఎక్కడ కూడా కక్ష పూరిత రాజకీయాలు చేయడం లేదని అన్నారు. ఓట్లు కావాల్సి వచ్చినప్పుడు టిఆర్ఎస్ నాయకులు ఓట్ల రాజకీయం చేస్తారని అన్నారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ పరిపాలనలో ముస్లింలను అనిచి వేశారని అన్నారు. ముస్లింలకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా ముస్లిం అభివృద్ధిని అడ్డుకున్నారు అని అన్నారు. కొందరు బీఆర్ఎస్ కు చెందిన మైనార్టీ నాయకులు బానిస బతుకులుగా బతుకుతున్నారని అన్నారు. పవిత్ర రంజాన్ నెలలో ఇఫ్తార్ విందుపై అవమానించేలా




మాట్లాడిన మీరు అసలు ముస్లిం నాయకులేనా అని అన్నారు. ఇఫ్తార్ విందుపై ఎగతాళి చేస్తే ఆ అల్లాహ్ కూడా మిమ్మల్ని క్షమించడు అని అన్నారు. దేశంలో ముస్లింలను ఫస్ట్ గా గుర్తించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇది వాస్తవం కాదా అని అన్నారు. మతం ముసుగులో వచ్చిన బిజెపికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్నదని అలాంటి పార్టీలో ఉంటూ ముస్లిం అభివృద్ధిపై మాట్లాడడం సిగ్గుగా ఉంది అని అన్నారు. ఇఫ్తార్ విందుకు ఎవరైనా రావచ్చు అని ముస్లిం గా మీకు తెలియదా అని ఇఫ్తార్ విందుకు రావద్దు అని మేము ఎక్కడ చెప్పలేదు అని అన్నారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు మెప్పు పొందేందుకు బీఆర్ఎస్ ముస్లిం నాయకులు ఇతర పార్టీలపై బురద జల్లే కార్యక్రమం పెట్టుకున్నారు అని అన్నారు. మీ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. ఇఫ్తార్ విందు కు గత 10 సంవత్సరాలలో ఇఫ్తార్ విందుకు కలెక్టర్లు ముఖ్యమంత్రి వచ్చాడా అని అన్నారు. ఇప్పటికైనా విమర్శించడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తే ఊరుకో బోము అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు వహాబ్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయాజుద్దీన్ ఎన్ ఎస్ యు ఐ డిస్టిక్ అధ్యక్షులు అస్మత్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్ అజ్మత్ అలీ పాల్గొన్నారు

# తండ్రి కలను నెరవేర్చిన తనయ

- డాక్టర్ పట్టా అందుకున్న శ్వేత
- పేద పిల్లలకు చదువే ఆయుధం కావాలి

తొగుట మార్చ్ 29 (ప్రజా జ్యోతి ):
తండ్రి తమ పిల్లల గురుంచి ఎన్నో కలలు కంటారు.. వాటి సాకారం కోసం సర్వస్వం దారపోస్తుంటారు... తన బిడ్డ డాక్టర్ కావాలని ఓ తండ్రి ఎన్నో కలలు కన్నాడు.. బిడ్డ కోసం ఎంతో శ్రమించాడు.. తండ్రి శ్రమకు తగ్గట్టుగా






కుమార్తె కూడా అహర్నిశలు శ్రమించింది.. తండ్రి ఆకస్మాత్తుగా దూరమైనా తండ్రి కన్న కలల సాకారం కోసం కృషి చేసింది. తండ్రి లేని లోటును తల్లి అన్ని తానై నెరవేర్చింది... శనివారం ఆ కుమార్తె డాక్టర్ పూర్తి చేసి పట్టా అందుకుంది. తండ్రికి అంకితమిచ్చింది. తొగుట మండలం వెంకట్రావ్ పేటకు చెందిన పోతరాజు యాదగిరి దంపతులది పేద కుటుంబం. తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ కూలీ పనులతో కుటుంబాన్ని పోషించేవారు. తన కూతురు డాక్టర్ కావాలన్న లక్ష్యంతో ఉన్నత చదువులు చదివించారు. గత మూడు నాలుగు ఏళ్ల తండ్రి యాదగిరి ఆకాల మరణం చెందారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన చదువు మాత్రం మానలేదు. కూతురు చదువు తల్లిపై పడగా తల్లి ధైర్యంతో ఎంబిబిఎస్ చదివించింది. యాదగిరి మృతి చెందినప్పటి నుంచి హైదరాబాదులో ఉంటున్నారు . అక్కడ కూలీ పనులు చేస్తూ కూతురును బాగా చదివించింది. నాలుగేళ్ల ఎంబిబిఎస్ పూర్తి కావడం వల్ల శుక్రవారం మమత అకాడమి ఆఫ్ మెడికల్ సైన్స్ వారు డాక్టర్ పట్టాను శ్వేతకు అందించారు. డాక్టర్ పట్టా అందుకోవడం వల్ల ఆ కుటుంబం సంతోషంలో మునిగితేలింది.

ఇలాంటి స్పూర్తి అందరూ తీసుకోవాలి..శ్వేత

పేదరికం సాకుగా పెట్టుకొని వెనక్కి తగ్గడం అంటే అది మన బలహీనతే.. ఆర్థిక సమానత్వం రావాలి అంటే.. కష్టపడి ముందుకు సాగాల్సిందే.. చదువును మించిన భవిష్యత్ లేనే లేదు. పేదలకు తనవంతు వైద్య సేవలు అందిస్తాను.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :
కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన సుంచు



బాలమల్లు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి శనివారం చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు పదహారు వేల ఆరు వందల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన బాల మల్లు కుటుంబానికీ దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని యూత్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో నందకుమార్, జగన్, పెద్దంకుల నాగరాజు, గాజులపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఖురాన్ పఠనం పూర్తి చేసినవారికి ఘనంగా సన్మానించిన

జహీరాబాద్, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గ పట్టణ కేంద్రంలో గల భారత్ నగర్ ( తమ్మడ్ పల్లి )లో గత 26 రోజులుగా రంజాన్ మాసం ప్రారంభ మైన నాటి నుంచి శుక్రవారం రాత్రి వరకు కాలనీ పరిధిలోని వార్డులో మజీద్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని ఘనంగా పురస్కరించుకోవడమే కాకుండా ప్రతిరోజు అనంతరం ఈషా



నమాజ్ రోజుకు ఒక పర పఠనం చేసి ఖురాన్ పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహ్మద్ (కేకే ) ఆధ్వర్యంలో మస్జిద్ ఇమామ్, మౌలానాలకు శాలువా పూలమాలవు కప్పి ఘనంగా సత్కరించారు. భారత్ నగర్ కాలనీకి ఎన్నో సేవలు అందించి కాలనీ వాసుల కష్టసుఖాలు అందు బాటులో ఉండి సేవలందించిన ఘనత మహమ్మద్ ఖదీర్ అహ్మద్. మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇమామ్ అంకితభావంతో రోజువారి ఖురాన్ పట్టణంలో చేసే ముస్లింలకు ముక్తి వైపు నడిపించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భారత్ నగర్ కాలనీ వాసుల యోగక్షేమాలు గురించి దేవుడితో నిరంతరం ప్రార్థన చేయాలని కోరారు.

# ప్రజా జ్యోతిబీ రేగోడ్:ఫాల్గుణ అమావాస్య సందర్భంగా గోకర్ణేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

పాల్గొన్న రాష్ట్ర నాయకుడు పోలీస్ కృష్ణ
శనివారం ఫాల్గుణ అమావాస్య సందర్భంగా శ్రీ వీర హనుమాన్ గోకర్ణేశ్వర ఆలయంలో ఉదయం ప్రత్యేక అర్చన, హెూమ, నవగ్రహ పూజా, ప్రత్యేక పూజా, బజనా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మహేష్ కుమార్ తెలిపారు. అనంతరం సిందోల్ నందకుమార్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమము చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు పోలీసు కృష్ణ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియూ అధ్యక్షుడు అంజిబాబు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాయపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన

- పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ
- గంజాయి సైబర్ నేరగల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- గుర్రాల సూపర్ వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేస్తాం

రాయపోల్ మార్చి 29 ప్రజా జ్యోతి
రాయపోల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, రికార్డులను పరిశీలించడం జరిగిందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. శనివారం రాయపోల్ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐకి సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు.
ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు. ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. రాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు



సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విజుబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం, సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు.
పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.
రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి,సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లోనే ఆదర్శంగా మెదక్ జిల్లా

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి29
మెదక్ జిల్లాలో వైద్య ప్రమాణాలు 24 గంటలు మెరుగు పరిచేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తెల్లవారుజామున 1 %ఖఎ% నుండి 3 %ఖఎ% గంటల వరకు నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి, కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏరియా ఆసుపత్రి లోని ఆత్యావసర చికిస్తా విభాగం ఇన్ పేషంట్ వార్డ్, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించడం జరిగిందని మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు రాత్రి వేళలో కూడా ఆదర్శంగా ఉందని వైద్యాధికారులు సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తున్నారని చెప్పారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, ,అలాగే రోగులతో మాట్లాడి వారికి రాత్రి వేళలో అందుతున్న సదుపాయాలు మరియు వారి ఆరోగ్యం గురించి ఆరా తీసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో రాత్రి పుట అందుబాటులో ఉన్న వైదులు మరియు సేవలను పరిశీలిస్తుండగా సుమారు 2:00 %ఖఎ% సమయంలో



108 వాహనంలో ఆవంచ గ్రామానికి చెందిన మహిళా పురిటి నొప్పులతో రావడం జరిగిందని , అట్టి మహిళకు ఆసుపత్రి వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి సాదారణ కాన్పు చేసి తల్లి బిడ్డలను సురక్షితంగా వుంచడం హర్షణీయమని కొనియాడారు. అదే విదంగా సుమారు ఉదయం 3 గంటల ప్రాంతంలో కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా ఆ సమయంలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం చూసి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోనే మెదక్ జిల్లా వైద్య సేవలలో మొదటి స్తానంలో నిలబెటాడానికి వైద్యశాఖలోని అన్నీ విభాగాలు కృషి చేస్తున్నాయని ఇ సందర్బంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తూ కరెంటు షాక్.. వ్యక్తి మృతి



జహీరాబాద్, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )
విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి చెందిన ఘటన జహీరాబాద్ మండలం లో జరిగింది. వివరాలు.. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని డా.ఉషా కిరణ్ ఫాంహౌస్ వద్ద శనివారం ఉదయం కరెంటు వైర్లు తెగిపడి అసద్గంజ్ గ్రామానికి చెందిన నరసింహా రెడ్డి (43)పై పడటంతో



అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# అలిరాజ్ పేటలో పౌరహక్కుల దినోత్సవం

జగదేవపూర్:మార్చి29(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండలంలో అలిరాజ్ పేట గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహశీల్దారు రఘు వీరారెడ్డి, ఏఎస్ఐ రమణారెడ్డిలు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కులపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో కుల, మత బేధాలు లేకుండా మనుషులంతా




ఒకటిగా ఉండాలని, ఎవరి పట్ల వివక్ష చూపొద్దన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుప్పలు కుప్పలుగా

- ఐదు వేల కోళ్లు మృతి

జగదేవపూర్:మార్చి29(ప్రజాజ్యోతి)
ఎండ ప్రభావమో..లేదా బర్డ్ ఫ్లూ వల్లనో తెలియదు కానీ పౌల్ట్రీ కోళ్లు పది రోజులుగా కుప్పలు కుప్పలుగా మృత్యువాత పడుతున్నాయని పౌల్ట్రీ నిర్వహకులు నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన గంధ్ర నరేందర్ పౌల్ట్రీ పరిశ్రమతో కొన్నేళ్లుగా ఉపాధి పొందుతున్నారు. తనకున్న ఆరువేల పౌల్ట్రీ ఫాంలో కోళ్లు పెంచుతూ వస్తున్నారు. కాగా ఇటీవల దేశ, రాష్ట్ర వ్యాప్తంగా బర్డ్ ఫ్లూ వైరస్ కోళ్లు అక్కడక్కడ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయా కంపెనీల నిర్వహకులు బర్డ్ ఫ్లూ వైరస్ వల్ల కాదని, చికెన్ అందరూ



తినవచ్చని పట్టణాలలో చికెన్ మేళాలు నిర్వహించి బర్డ్ ఫ్లూ భయంపై అవగాహన కల్పించారు. అయినప్పటికీ చికెన్ కొనుగోలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. పౌల్ట్రీ నిర్వహకులు నరేందర్ పెంచిన కోళ్లు ప్రస్తుతం రెండు కిలోల వరకు రావడం, గత పది రోజులుగా వందలకొద్దీ కోళ్లు మృత్యువాత పడడం వల్ల పౌల్ట్రీ రైతు నరేందర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన కోళ్లను తమ పొలం లోనే గుంత తీసీ పాతి పెడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఐదు వేల వరకు మృతి చెందాయని తమ గోడును వెల్లబుచ్చారు. సుమారు లక్షకు పైగా నష్టం జరిగిందని తమతో పాటు నష్టం జరిగిన పౌల్ట్రీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సన్మానం

చేర్యాల(ప్రజాజ్యోతి): చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్ష, కార్యదర్శులు గా ఎన్నికైన ఆరేళ్ల విరమల్లయ్య, తాటికొండ ప్రణిత్ గార్లను సీపీఎం నాయకులు కలిసి శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతు చేర్యాల కోర్టు అభివృదికి, పెద ప్రజలకు,బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్, శెట్టిపల్లి సత్తి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,బద్దిపడిగె క్రిష్ణరెడ్డి,అలెటి యాదగిరి, దాసరి ప్రశాంత్, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి.... నిరుపేదల పాలిటి పెన్నిధి...



**కుత్బుల్లాపూర్ మార్చ్ 29(ప్రజా జ్యోతి) :** చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 47 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్ర శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం


- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అంగీకారమైన సన్నాహక సమావేశం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 29(ప్రజా జ్యోతి) :** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ,మహాత్మా గాంధీ మరియు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,కొంపల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ అధ్యక్షతన కొంపల్లి మల్టీపర్పస్ హాల్ లో మరియు 131 డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, 132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ అధ్యక్షతన టి.ఎన్.ర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో, ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి మరియు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ మరియు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష విరమణ

**– బొక్క నరసింహారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ బిక్షపతి చారి ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలి. మీర్పేట్ ప్రాంతాల్లో పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలని బిజెపి డివిజన్ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ బిక్షపతి చారి డిమాండ్ చేశారు. పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలి మూడు రోజుల నుండి నిరాహార దీక్ష కొనసాగించడం జరిగింది చివరి రోజున ముఖ్య తిథిగా హాజరైన బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇలాగే చేస్తే ఇంటికే పరిమితం చేశారని గుర్తు చేశారు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ఈ సందర్భంగా అన్నారు బిజెపి డివిజన్ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ బిక్షపతి చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చేతగాని ప్రభుత్వమని పేదలపై భారం మోపడం భావ్యం కాదని మీర్పేట్ లో అభివృద్ధి జరిగింది అనటం ఒక బూటకం ఒక నాటకం అని అన్నారు ఇక్కడ గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ ప్రజానీకాన్ని పట్టించుకోకపోవడం శోచనీయమని పేద ప్రజలు ఆదుకోవాల్సింది పోయి పైగా ఇంటి పన్నులు పెంచడం భావ్యం కాదని అన్నారు మీర్పేట్ లో సీసీ రోడ్లే గాని డ్రైనేజీ వ్యవస్థ గాని ఏమాత్రం బాగోలేదని ఈ సందర్భంగా అన్నారు పేద, మధ్యతరగతి కుటుంబాలకు పాత, కొత్త కాలనీలోని ఇళ్లకు జీహెచ్ఎంసీ వసూలు చేస్తున్న పన్ను విధానానికి 50 శాతం తగ్గించాలని డిమాండ్ చేశారు. వెంటనే అభివృద్ధి పనులు నిర్వహించకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని డిమాండ్ చేశారు అనంతరం నిరాహార దీక్షలో పాల్గొన్న బిజెపి శ్రేణులకి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బిజెపి కార్యకర్తలు మహిళలు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పౌరులు తమ హక్కులను పొందాలి

**తహశీల్దార్ వెంకటేష్**



**బషీరాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి :** సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని తహశీల్దార్ వెంకటేష్ అన్నారు. బషీరాబాద్ మండలంలో ఇస్మాల్పూర్ గ్రామంలో శనివారం రోజు సివిల్స్ రైట్స్ డే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో తహశీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతినెల 29వ తారీకు ఒక్కొక్క గ్రామంలో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి, గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎంతో అవసరం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి) :** వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, వీడియో కాలనీ, జె.పి నగర్,దోవా కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షులు,సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ...వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని,1984 లోనే కోరిందని మెజారిటీ లేకపోవడం వలన కాలేదని,జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎన్నికల ఖర్చు తగ్గింపు, ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు.

స్వీడన్, దక్షిణాఫ్రికా, యు ఎస్ ఏ మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారని గుర్తు చేసారు,2024 లోక్సభ ఎన్నికల అంచనా వ్యయం : ?1.35 లక్ష కోట్లని,జమిలి ఎన్నికల వల్ల ?4.5 లక్ష కోట్లు మిగులుతాయి, (జి డి పిలో 1.5%) శాతం అని పేర్కొన్నారు,మొదటి దశలో లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించి తర్వాత 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు,దీనికోసం ఆర్టికల్ 82%జు%, 83, 172, 327 రాజ్యాంగ సవరణలు అవసరమన్నారు.

దీని వలన విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందనే విమర్శలు ఉన్నాయి కానీ స్థానిక పార్టీల ప్రాముఖ్యత ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు, అన్ని అనుకులంగా జరిగితే 2029 నాటికి అమలు చేస్తే, 2034 నాటికి పూర్తి స్థాయిలో అమలు అవ్వడానికి అవకాశం ఉందన్నారు, ప్రపంచపటంలో మన దేశాన్ని అత్యంత క్రియాశీలక, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటమే మోదీ ధ్యేయమని, ఇప్పటికే దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని,ఇక ముందు కూడా ఏంచేసినా దేశాభివృద్ధి కోసమేనన్నారు.

ప్రతి కాలనీ, బస్తీ లలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్, మాణిక్ రావు,వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్, వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్, అంకమ్మ చౌదరి, మొదలగువారు పాల్గొన్నారు,

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవం

**కట్టా వెంకటేష్ గౌడ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ. నందమూరి. తారకరామారావు గారి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. జెపి నగర్లోని ఎన్.టి.ఆర విగ్రహానికి సిద్ధిక్ నగర్ పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అలాగే మియాపూర్ 108 డివిజన్లోని ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ వద్ద టిడిపి పార్టీ జెండా వందనం నిర్వహించి మియాపూర్ 108 డివిజన్ తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు నల్లమల.రాకేష్ చౌదరి మరియు క్రీ నానిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 43 కేజీల కేకును కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సామా భూపాల్ రెడ్డి విచ్చేసినారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా.వెంకటేష్ గౌడ్ ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రజల ఆదరాభిమానాలను పొందుతూవస్తోంది అంటే అందుకు కారణం ఈ సమాజమే దేవాలయం, ఈ ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు, నిరుపేద ప్రజలను, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో అభివృద్ధి పదంవైపు నడిపించాలని,ముఖ్యంగా స్త్రీలకు పురుషువతో సమానంగా హక్కులను కల్పిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఒక గొప్ప ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అదికొద్ది నెలల్లోనే గెలిచి అధికారంలోకి వచ్చి ప్రజల ఆదరాభిమామాలను పొందిన యుగ పురుషుడని అలాంటి ఎన్టీఆర్ గారి ఆశయాలను తూచా తప్పక పాటిస్తూ తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పదం వైపు ఒక విజన్ తో పనిచేసి అభివృద్ధిని చేసి చూపిస్తున్న వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. కన్నతల్లి లాంటి మన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... కృషి ఉంటే సాధించలేనిది లేదు అని స్వర్గీయ నందమూరి తారక రామారావు,నారా చంద్రబాబు నాయుడు చెప్పడమే కాక చేసి చూపించారు అని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల మన్ననలను పొందుతూ శనివారం 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగ వాతావరణంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని ఇందుకు మియాపూర్ 108 డివిజన్ తెలుగు యువత నిర్వహించిన ఈ 43 కేజీల కేక్ కటింగ్ అనేది మామూలు విషయం కాదు అని ఇది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు గొప్ప స్ఫూర్తిని కలగజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి యాదవ్ ,విజయ్ కృష్ణ, కోటేశ్వరరావు, పోలిన సుబ్బారావు, అట్లూరి చిట్టిబాబు,ఆనంద్, ఈశ్వర్ గౌతమ్, శ్రవణ్ నల్లమల రమేష్,తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మనపిల్లలను చేర్చాలి - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**సంగారెడ్డి, మార్చి 28, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం. ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలపై చర్చ. స్వయం ఉపాధి పథకాల అమలులో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య వైద్య సేవలు. ఎస్సీ ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టే ఎందుకు ప్రత్యేక చర్యలు. పారదర్శకంగా విచారణ బాధితులకు న్యాయం అందించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు. మన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని, బడిబాట కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం %ఇ% హక్కుల పరిరక్షణ, వెనుకబడిన తరగతుల, గిరిజన %ఇ% దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (%ఖ్ప/ఇఊ ఆంజు జుబీశి%) అమలు %ఇ% కేసుల పరిశీలన. కులవృత్తుల అభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాల పురోగతి. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ,సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ, వెనుకబడిన తరగతుల, గిరిజన, దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు. స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ, అమలులో సాంకేతిక సమస్యలు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ. అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్ష. అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల ఆరోగ్య సంరక్షణ. తనిఖీలు నిర్వహించాలని అన్నారు .ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు. బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకత. నిరపాయంగా బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరెడ్డి, జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖేలేష్ రెడ్డి, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ఆర్డీఓలు, డిస్పీలు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు పోటీల్లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు పోటీలు.. పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ గారు పలువురు ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కరాటేలో గెలుపొందిన వారికీ మెడల్స్, అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తెలంగాణ కరాటే అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం



**పరిగి, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి యం. గోపాల్ జిల్లా పరిషత్ పాఠశాల నం.1 పరిగిలో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈ సంవత్సరమునకు సంబంధించిన పాఠశాల విద్యార్థుల యొక్క (ఎఫ్ఏ1, ఎఫ్ఏ 2, ఎఫ్ఏ 3, ఎఫ్ఏ 4 అలాగే ఎల్ఐపి (బేస్ లైన్, మిడ్ లైన్ ,ఎండ్ లైన్) విద్యార్థుల పరీక్షల ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేసిన, చేయాల్సిన అంశములను గురించి వివరణ తీసుకుంటూ నమోదు చేయాల్సిన ఆన్లైన్ విషయాలపై చర్చించడం జరిగింది. అలాగే వచ్చే సంవత్సరమునకు సంబంధించిన విద్యార్థుల యొక్క యూనిఫార్మ్ మండలమునకు రావడం జరిగింది, వాటిని మండల మహిళా సమాఖ్య వారికి కుట్టడానికి ఇవ్వటము జరుగుతుందని చెప్పటం జరిగింది. అలాగే మండల మహిళా సమాఖ్య ఏపియం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యునిఫార్మ్ విద్యార్థుల కొలతలతోనే కుట్టడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అలాగే ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో నాణ్యమైన శుభ్రమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. అలాగే అపార్ జనరేషన్ కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఎల్ఎఫ్ఎల్ హెచ్ యంలు, ఎస్ఏలు హెచ్యం హెడ్మాస్టర్స్ పాల్గొన్నారు.

## జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**కుత్బుల్లాపూర్ మార్చ్ 29(ప్రజా జ్యోతి) :** 125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ ఎర్రోళ్ల తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి నిదర్శనం

- ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్




**కుత్బుల్లాపూర్ మార్చ్ 29(ప్రజా జ్యోతి) :** జగదీర్ గుట్ట ఇఫ్తార్ విందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగకు ముస్లిం సోదరులు ఒక నెల ఉపవాసం ఉండి జరుపు కోనే గొప్ప విస్తార్ విందు మతసామరస్యానికి నిదర్శనం అని అన్నారు భారతదేశంలో కులాలు మతాలు విభిన్న సంస్కృతులు చాలా గొప్పవి భారతదేశ గొప్పతనం ప్రపంచానికి చాటి చెపుతామని అన్నారు ఇఫ్తార్ విందులో పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నరసింహులు ఎస్సై శంకర్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు జనార్ధన్ వివిధ పార్టీల రాజకీయ నాయకులు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గియాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 29(ప్రజా జ్యోతి) :** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం ఐదు గంటలకు పెరుగుతున్న ఎండను దృష్టిలో పెట్టుకొని తీసుకోవలసిన జాగ్రత్తలు, వడ దెబ్బ తగలకుండా, ఆరోగ్య పరమైన సూచనలపై నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అథితి గా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలి, చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఎండలు పెరుగుతున్న సందర్భంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి అదనపు గంటలు చేయాలనీ అధికారులు చెప్పడం పై వారు మండిపడ్డారు. ఎండ కాలం మున్సిపల్ కార్మికులకు తరుచుగా ఉచిత వైద్య శిబిరాలు పెట్టి వైద్యం చేయాలనీ వారు కోరారు. అలాగే మున్సిపల్ కార్మికులు ధరించే దుస్తువులు, చెప్పులు, చీపుర్లు, టోపీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో గ్రామపంచాయతిగా ఉన్నపుడు ట్రాక్టర్లతో చెత్త సేకరించే వారు అని, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత చెత్త సేకరించడం ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి పోవడం వల్ల అది ఒక మాఫీయగా తయారైయింది అని, అలాగే ఉదయం షాపుల వద్ద డబ్బులు వసూలు చేయడం ప్రైవేట్ కాంట్రాక్టు వ్యక్తులకు ఇవ్వడం వల్ల షాపుల వద్ద వసూలు కూడా మాపియాగా మారుతుంది అని అన్నారు. పెద్ద, పెద్ద వెంచర్లు, అపార్ట్మెంట్ పర్మిషన్లు లేకుండా నిర్మిస్తున్న చూస్తూ ఊరుకుంటున్న మున్సిపల్ అధికారులు చిన్న, చిన్న షాపులు, తోపుడు బండ్ల వద్ద ఇరువై రూపాయలు, ముపై రూపాయలు వసూలు చేస్తున్నారు అని సిబ్బంది అంటున్నారు అని, ఆలా చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇదే విధంగా మున్సిపల్ అధికారులు కార్మికులను ఇబ్బంది పెడితే పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, లక్ష్మి, అమృతమ్మ, సూపర్వైజర్ జీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్ల డి.ఏ లు ఎప్పుడిస్తరు

### -తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా

జగిత్యాల,మార్చి29, (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ %ు% ఉపాధ్యాయుల మద్దతుతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 మాసాలు దాటినా, ఐదు పెండింగ్ డి.ఏ ల మంజూరులో నిర్ణయం తీసుకోకపోవడం దురదృష్టకరమని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ అన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు భేషుగ్గా అమలు చేసుకుంటూ, ఠంచనుగా ఆరు మాసాలకు ఒకసారి డి.ఏ లు మంజూరు చేస్తుంటే, మరోవైపు మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన మేనిఫెస్టోలో ప్రకటించినా కూడా డి.ఏ ల మంజూరులో మీనమేషాలు లెక్కించడం ఉద్యోగుల హక్కులను కాల రాయడమేనని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి ఆత్మ వంటి వారని, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేది, ధనాత్మక వైఖరి ప్రతిబింబింప చేసేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ%ు% ఉపాధ్యాయులేనని ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి వెంటనే డి.ఏ లు ప్రకటించాలని పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా టిఆర్టిఎఫ్ టీం అధ్యక్ష%ు% కార్యదర్శులు తుంగూరి సురేష్ , శ్రీనివాస్ గౌడ్, విజయ ఆనందరావు, గంగుల రణధీర్, తూడూరి సతీష్ గౌడ్, కోరుట్ల రాజ్ కుమార్, మంచి కట్ల లక్ష్మీకాంతం, సంయోద్దీన్, గౌరీ భూమేశ్వర్, సిరాజ్, రాజ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది,రంజాన్,శ్రీరామ నవమి పండుగల నేపథ్యం లో పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలి

- వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి
- జగిత్యాల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమీక్ష

జగిత్యాల టౌన్,మార్చి 29, (ప్రజాజ్యోతి)
శ్రీరామనవమి,ఉగాది,రంజాన్ పండుగల నేపథ్యం లో పట్టణం లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మున్సిపల్ కమిషనర్,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవికాలం నేపథ్యంలో జగిత్యాల పట్టణం లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఎక్కడెక్కడ సమస్య ఉంది వార్డు లో నీటి సమస్య పరిష్కారానికి



ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ఆరా తీశారు.క్షేత్రస్థాయిలో వార్డులలో పరిశీలన చేయటం ద్వారా సమస్యలు దృష్టికి వస్తాయని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల లో నివసిస్తున్న ప్రజలకు వేసవి లో నీటి ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,నాయకులు ఆడువాల లక్ష్మణ్,వొద్ది రామ్మోహన్ రావు, జుంభర్తి రాజ్ కుమార్, టిపిఓ శ్రీనివాస్ , టిపిఎస్ ప్రవీణ్, పాల్గొన్నారు.

## రాజారం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు

ధర్మపురి (మార్చి 29)ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని రాజారం ప్రాథమిక పాఠశాల యందు ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణ అరిటాకులు,మామిడాకుల తోరణాలతో అలంకరణ చేసి ఆరు రుచులతో ఉగాది పచ్చడి తయారుచేసి భక్ష్యాలు (బూరెలు) కూడా



విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధు శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం బండారి సతీష్,చుంచుకాల శ్వేతారాణి,చల్ల కృష్ణ మరియు అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం నరహరి,స్వప్న,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆర్జీ1 కన్వీనర్ గా ఆరేపల్లి

గోదావరిఖని , మార్చి 29 (ప్రజా జ్యోతి)
సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్140/2018 ఆర్జీవన్ కన్వీనర్ గా ఆరేపల్లి హరీష్ నియమితులయ్యారు.ఈ మేరకు



శనివారం ఏరియా జిఎం తో జరిగిన సమావేశంలో సంఘం జనరల్ సెక్రెటరీ ఆంథోటి నాగేశ్వర్ రావు కమిటీని పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కుల రక్షణకు ఎల్లప్పుడూ సభ్యులు కట్టుబడి పని చేయాలని సూచించారు.హక్కుల సాధనలో సంఘం సమస్యలు పరిష్కారంలో జిఎం సహకరించాలని కోరారు.అనంతరం హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు ఎల్కతుర్తి రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు సెంట్రల్ కమిటీ సభ్యులు ఇరువురాల శ్రీనివాస్ ఏరియా లైసెన్స్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు నాయకులు ఈర్ల రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శంకర్,రాకేష్,రాజేష్, సంతోష్,శివ,బాలకిషన్,శరత్,సుభాష్,కుమార్ రాజా పాల్గొన్నారు.

# నేడే యుగాది

- నేటి నుండే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం యుగాది తెలుగు సంవత్సరం ప్రారంభం

జగిత్యాల, మార్చి 29, (ప్రజాజ్యోతి)
యుగ ం ఆది = యుగాది.......!!
భాషాపరంగా యుగాది సరైన పదం. ఉగాది అనే పదం వికృతిపదం. అయితే రెండూ ఒకే అర్థాన్ని బోధించే పదాలే. సోమకాసురుని నుండి వేదాలను విష్ణువు రక్షించిన రోజు ఉగాది. నూతన కల్పంలో జగత్తు సృష్టిని బ్రహ్మ ప్రారంభించిన రోజు. ఆరు రుచుల కలయికతో అనారోగ్యా లను అంతం చేసేది ఉగాది. హిందువుల పండుగల సంప్ర దాయానికి మొదలు ఉగాది. వరాహమిహిరుడు ఈ ఉగాది నాడే పంచాంగాన్ని పరిచయం చేశాడని అంటారు. శ్రీరాముడు, విక్రమాదిత్యుడు, శాలివాహనుడు మొదలైన వారు ఉగాదినాడే పట్టాభిషిక్తులైనారని ఆర్యులు చెబుతారు. సంవత్సరాది నాడు ప్రజలు తెల్లవారక ముందే నిద్ర లేచి, కాలకృ త్యాలు తీర్చుకొని, తలకు స్నానం చేసి కొత్త బట్టలు ధరించి, ఇష్టదైవానికి పూజలు చేసి, షడ్రుచుల పచ్చడిని ఆరగించాలి. నిర్ణీత సమయంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం చేయాలి.తిథిర్వారంచ నక్షత్రం యోగః కరణమేవచ, పంచాగస్య ఫలం శృణ్వన్ గంగాస్నాన ఫలం లభేత్. తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే పంచాంగ శ్రవణం వల్ల గంగా స్నానంతో సమానంగా పుణ్యం, పురుషార్థం లభిస్తుందని పై శ్లోకం చెబుతున్న భావం. కొత్త సంవత్సరంలో గ్రహ, రాశిఫలాల్లో, నామ నక్షత్రాల్లో తేడా వస్తే దోషనివారణ కోసం శాంతి హోమాలు, వ్రతాలు, పూజలు చేసి సుఖశాంతులతో ప్రజలు జీవించడానికి పంచాంగ శ్రవణం ఉపయోగపడుతుంది. నవగ్రహాల్లో సూర్యుడు తేజస్సును, చంద్రుడు భోగభాగ్యాలను, కుజుడు శుభాలను, బుధుడు బుద్ధివికాసాన్ని, గురుడు జ్ఞానవి త్తాన్ని, శుక్రుడు కార్యసిద్ధిని, శనీశ్వరుడు దుఖ వినాశాన్ని, రాహువు సంతోషకరమైన రాణింపును, కేతువు చెప్పుకోదగి నంత గొప్పదనాన్ని కలిగిస్తారని విద్వాంసులు చెబుతారు. ఆరోగ్యమనే మహాభాగ్యాన్ని కలిగించేది ఉగాది పచ్చడి. శాస్త్రవచనాల్లో దానికి నింబకుసుమ భక్షణం, అశోకకళికా ప్రాశనం అనే పేర్లు కూడా ఉన్నాయి. తీపి, ఉప్పు, చేదు, వగరు, పులుపు, కారం సమపాళ్లలో కలిపి ఈ పచ్చడిని తయారు చేస్తారు. తీపికి బెల్లం, ఉప్పునకు ఉప్పు, చేదుకు వేపపూత, వగరుకు మామిడి ముక్కలు, పులుపునకు చింత పండు, కారమునకు మిరియాలు ఉగాది పచ్చడిలో వాడు తారు. వీటికి తోడు తమతమ ఇష్టాలను బట్టి జీలకర్ర, అరటిపండ్లు, ఎండుద్రాక్ష, జీడిపప్పు వంటివి కూడా కలిపి గొప్ప ఔషధంగా ఆరగిస్తారు. ఈ పచ్చడిని చైత్ర శుద్ధ పాడ్యమి మొదలు ఒక పక్షం రోజులు సేవిస్తే వాత, పిత్త, కఫములకు చెందిన రోగాలన్నీ పటాపంచలవుతాయని వైద్యశాస్త్రం చెబుతుంది. భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రేతరులు సైతం సంవత్సరాది ఉత్సవాలను జరుపుకుంటారు. తమిళులు, మళయాళీలు, మరాఠీలు, సిక్కులు ఈ పండుగను జరుపుకోవడం మనకు తెలుసు.
ఉగాది పర్వదినం ఈ సంవత్సరం నేడు మార్చి 30న పిలువబడే
శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరం ఉగాది ఈ ఉగాది తెలియపరిచే కొన్ని విషయాలు తెలుగు సంవత్సరాది ఉగాది. జీవన రాగాన్ని ఆలపించే కోయిల గానాలూ, మమతల పరిమళాలు పంచే ప్రసవాలతో ఆహ్లాద వాతావరణం. కష్టాల వడగాడ్పులకు చలించక చైత్రంలో తరువుల్లా స్థిరంగా నిలవడమే లక్ష్యం. ఒక్కోసారి ఆశల ఆకులు రాలినా మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా, నవ జీవితానికదే నాంది, మరెన్నో ఉగాదులకు పునాది.
చైత్ర మాసంలో ప్రకృతి సప్త వర్ణ శోభితం అవుతుంది. మోడువారిన తరువులు చిగురాకుల చీరలు చుట్టి హొయలుపోతాయి. అందాకా మూగబోయిన కోకిల గొంతు సవరించుకుని కిలకిలరావాలు పలికిస్తుంది. పల్లవాలు సోయగాలు. పోతే మల్లెలు మధుర పరిమళాలు వెదజల్లుతాయి. ఎటు చూసినా ఆనందాలూ ఆహ్లాదాలతో హృద్యంగా ఉంటుంది. చైత్ర మాసాన్ని మధుమాసంగానూ పిలుచు కుంటాం. మధువు అంటే తేనె. జీవితం తేనెలా అమృతతుల్యం కావాలనేది ఆంతర్యం. పురాణాలను అనుసరించి బ్రహ్మదేవుడు ఈ సమస్త చరాచర విశ్వాన్ని చైత్రమాస శుక్లపక్ష పాడ్యమి నాడు ప్రారంభించాడు. అందుకే చైత్ర ఆరంభ దినాన్ని వేడుక చేసుకోవడం ఆనవాయితీ.అబ్దాదౌ నింబకుసుమం శర్కరామ్లఘృతైర్యుతం భక్షితం పూర్వయామే తు తద్వర్షే సౌఖ్యదాయకం శతాయు వజ్రదేహాయ సర్వసంపత్కరాయ చ సర్వారిష్ట వినాశాయ నింబకం దళభక్షణం%శీ%.ఉగాది రోజున మన శక్తికి తగ్గట్టుగా పూర్ణ కుంభదానం చేయడం శ్రేష్ఠం. వెండి, రాగి లేదా మట్టి పాత్రను నీళ్లతో నింపుతారు. అందులో గంధం, పూలు, అక్షతలు, మామిడి, వేప, మోదుగ, నేరేడు, అశోక తదితర పత్రాల చిగుళ్లు వేసి పూజిస్తారు. ఆ కుండను గురువులకు కానీ పెద్దలకు కానీ ఇంటి పురోహితుడికి గానీ ఇచ్చి వారి ఆశీస్సులను పొందుతారు. చైత్రే మాసి జగద్బ్రహ్మ ససర్జ ప్రథమేహని శుక్లపక్షే సమగ్రం తు తదా సూర్యోదయే సతి
శ్రీమహావిష్ణువు మత్స్యావతారమెత్తి సోమకాసురుడి నుంచి వేదాలను రక్షించి బ్రహ్మదేవుడికి అంద జేశాడు. ఆ శుభదినమే ఉగాది అనే కథనమూ ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉగాదిని మత్స్య జయంతిగా వేడుక చేసుకునే ఆచారం ఉంది. ఉగాది నాడు ఏం చెయ్యాలి?ఉగాది అంటే ముందుగా గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనమైన ఆ ప్రసాదం సేవించడం తోపాటు ఆచరించాల్సిన శాస్త్రోక్త విధులున్నాయి. నూతన సంవత్సర కీర్తనాద్యారంభం ప్రతి గృహధ్వజారోహణం నింబ పత్రాశనం వత్సరాది శ్రవణం నవరాత్రారంభః నూతన సంవత్సర ఆరంభాన్ని సూచిస్తూ ఉగాది ఎ ఆసన్నమయ్యే వేళ భగవత్ కీర్తనలు పాడుకుంటూ కాలక్షేపం చెయ్యాలి.
ద్వారాలను తోరణాలతో అలంకరించాలి. తీపి, పులుపు, కారం, చేదు, ఉప్పు, వగరు కలగలసిన పచ్చడిని ఆస్వాదించాలి. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్యదాయకమే. ముఖ్యంగా వేపపూత శరీరంలో చేరిన క్రిములను నశింపచేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలను సమానంగా స్వీకరించాలనేందుకు ప్రతీకగా షడ్రుచులతో మిశ్రితమైన ఉగాది పచ్చడి సేవిస్తారు. ఎలాంటి అనుభవం ఎదురైనా





స్థిరచిత్తంతో ఎదుర్కోవాలనే హితబోధ ఇందులో ఉంది. దాన్ని ఆరగించేముందు. శతాయుర్వజ్రదేహాయ సర్వసంపత్కరాయచ సర్వారిష్ట వినాశాయ నింబకం దళ భక్షణం అనే శ్లోకం పఠించాలి. ఉగాది పచ్చడి సేవనంతో వజ్ర సమానమైన దేహం, దీర్ఘాయుష్షు లభిస్తాయన్నారు మహర్షులు. తిథిప్రోక్తం మను బ్రహ్మ వారస్య మయసంభవం నక్షత్రం త్వష్ట రూపంచ శిల్పయోగం తదైవచ దైవజ్ఞం కరణంబైన ఇత్యేత అంగ లక్షణందీన్ని బట్టి తిథిని మన బ్రహ్మ, వారాన్ని మయబ్రహ్మ, నక్షత్రాన్ని త్వష్ణబ్రహ్మ, యోగాన్ని శిల్పి బ్రహ్మ, కరణాన్ని విశ్వజ్ఞబ్రహ్మ ఇలా పంచాంగాన్ని పంచబ్రహ్మలు సృష్టించారని. అర్ధమవుతోంది. ఈ పంచ బ్రహ్మలనే సనాతన బ్రహ్మలని పిలుస్తారు.ఉగాది రోజున పంచాంగ శ్రవణం ఎందుకు చేస్తారు? తిథౌశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్యవర్ధనం నక్షత్రాత్ హరతే పాపం యోగాద్రోగ నివారణం కణాత్కార్యసిద్ధిస్తు పంచాంగ ఫలముత్తమం కాల విత్కర్మకృత్ ధీమాన్ దేవతానుగ్రహం లభేత్ మనం ఏం చేసినా సత్ఫలితాలను ఆశిస్తాం. అందుకే పంచాంగ శ్రవణానికి ప్రయోజనాలను కల్పించారు. మహర్షులు. తిథుల శ్రవణ ఫలితంగా సంపదలు, వార శ్రవణంతో దీర్ఘాయుష్షు, నక్షత్రం గురించి తెలుసుకోవడం వల్ల పాపహరణం, యోగ ఎ శ్రవణమూలంగా రోగ నివారణ, కరణ శ్రవణ ఫలంగా కార్యసిద్ధి ప్రాప్తిస్తాయన్నారు. కనుకనే ఉగాదినాడు పంచాంగ శ్రవణంతో తరిస్తారు. ఆధ్యాత్మిక కోణం బంధుమిత్రులతో జీవితాన్ని నిత్య నూతనంగామలచుకోవడమే పర్వదినాల అంతరార్థం. ఉగాది కూడా అందరితో కలిసి వేడుకలా జరుపుకోవాలి అబ్దాదౌ బంధుసంయుక్తే మంగళస్నానమాచరేత్ వస్త్రం రాభరణై ర్దేహమలంకృత్య తత శ్చుచిః ఉగాది కాల సంబంధమైన పర్వం కనుక ఆదిత్యుణ్ని, విశ్వసృజనకు ఆరంభ దినం కాబట్టి సృష్టికర్త బ్రహ్మను ఆరాధించాలి. అలాగే ఇష్టదేవతలను పూజించి, పెద్దల ఆశీస్సులు అందుకోవాలి. శ్రీరామనవమిని తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించడం ఆచారం. దానికి ఆరంభదినం ఉగాదే. రాబోయే సంవత్సరంలో ఎలాంటి మంచి చెడులు జరగబోతున్నాయో తెలుసుకునేందుకు ఉగాదినాడు పంచాంగ శ్రవణం చేయడం పరిపాటి. పంచాంగమంటే తిథి వార నక్షత్ర యోగ కరణాలనే ఐదింటి కలయిక. బ్రహ్మదేవుడి ఐదు ముఖాల్లో తూర్పు ముఖం నుంచి తిథి, దక్షిణ ముఖం నుంచి వారం, పశ్చిమ ముఖం నుంచి నక్షత్రం, ఉత్తర ముఖం నుంచి యోగం, ఊర్ధ్వముఖం నుంచి కరణం అనే ఐదు అంగాలు ఉద్భవించాయి. పంచాంగం ఎలా పుట్టిందో తెలియజేసే మరో శ్లోకం కూడా ఉంది..తిథిప్రోక్తం మను బ్రహ్మ వారస్య మయసంభవం నక్షత్రం త్వష్ట రూపంచ శిల్పయోగం తదైవచ దైవజ్ఞం కరణంబైన ఇత్యేత అంగ లక్షణం దీన్ని బట్టి తిథిని మన బ్రహ్మ, వారాన్ని మయబ్రహ్మ, నక్షత్రాన్ని త్వష్ణబ్రహ్మ, యోగాన్ని శిల్పి బ్రహ్మ, కరణాన్ని విశ్వజ్ఞబ్రహ్మ ఇలా పంచాంగాన్ని పంచబ్రహ్మలు సృష్టించారని. అర్ధమవుతోంది. ఈ పంచ బ్రహ్మలనే సనాతన బ్రహ్మలని పిలుస్తారు. పంచాంగ శ్రవణం ఎందుకు? తిథౌశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్యవర్ధనం నక్షత్రాత్ హరతే పాపం యోగాద్రోగ నివారణం కణాత్కార్యసిద్ధిస్తు పంచాంగ ఫలముత్తమం కాల విత్కర్మకృత్ ధీమాన్ దేవతానుగ్రహం లభేత్మనం ఏం చేసినా సత్ఫలితాలను ఆశిస్తాం. అందుకే పంచాంగ శ్రవణానికి ప్రయోజనాలను కల్పించారు. మహర్షులు. తిథుల శ్రవణ ఫలితంగా సంపదలు, వార శ్రవణంతో దీర్ఘాయుష్షు, నక్షత్రం గురించి తెలుసుకోవడం వల్ల పాపహరణం, యోగ ఎ శ్రవణమూలంగా రోగ నివారణ, కరణ శ్రవణ ఫలంగా కార్యసిద్ధి ప్రాప్తిస్తాయన్నారు. కనుకనే ఉగాదినాడు పంచాంగ శ్రవణంతో తరిస్తారు.

## అర్నకొండ జడ్పిహెచ్ఎస్ లో ముందస్తు ఉగాది వేడుకలు


చొప్పదండి, మార్చి 29 ( ప్రజా జ్యోతి):
అర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తుగా విశ్వావసు సంవత్సర ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఉగాది పండుగ విశిష్టత, ప్రాముఖ్యత లను గూర్చి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు కానిగంటి రాజమౌళి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల ఆది పండుగ, తెలుగు నెలలో మొదటి రోజు చైత్రశుద్ధ పాడ్యమి రోజున నూతన సంవత్సరం ప్రారంభం కానుందని, పండుగ నాటికిరైతుల ఇండ్లలో ధాన్యం నిల్వ ఉంటాయని చెప్పారు. అందువల్ల సంతోషంగా పండుగ జరుపుకుంటారన్నారు. పచ్చడి తీసుకొని గుడి కి వెళ్లి పంచాంగ శ్రవణం వింటారని, ఏదయినా మంచి కార్యక్రమం చేపట్టిన అది విఘ్నం కాకుండా విజయవంతం అవుతుందని నమ్ముతారని అన్నారు. విద్యార్థులు పండుగ రోజున నూతన సంకల్పం చేబూని మంచి విద్యార్థులు గా, ప్రముఖులు గా పేరు తెచ్చుకోవాలని కోరారు. తదనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి పంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరిత, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి, కిషన్, సిబ్బంది విజయలక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.




## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్ మార్చి 29 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం సుల్తానాబాద్ ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 130 వ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...రుణమాఫీ వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి పారదర్శక పాలన అందించడం జరుగుతుందని చెప్పారు. రుణమాఫీ చేయకుండా బీ.ఆర్.ఎస్, బిజెపి పార్టీలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. సుల్తానాబాద్ మండలంలో పెద్ద ఎత్తున రుణమాఫీ జరిగిందన్నారు. ఎన్నికల ముందు తాము రూ.2 లక్షల వరకే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేసినట్టు స్పష్టం



చేశారు. గతంలో బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున కటింగ్లు పెట్టి రైతులకు అన్యాయం చేశారని చెప్పారు. ధాన్యం కటింగులు లేకుండా కొనుగోలు జరిపి రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే, సన్న వడ్లకు రూ.5 వందల బోనస్ అందించి రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మళ్లీ ఇదేవిధంగా బోనస్ అందిస్తామని చెప్పారు. సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా రైతులకు వెన్నంటి ఉన్నామన్నారు.తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికీ రానున్న ఉగాది నుండి సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. సన్న బియ్యం అందించి కాంగ్రెస్ ప్రభుత్వం మరో చరిత్ర సృష్టించబోతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. రైతులు రోడ్లపైకి కేజీ వీల్స్ తీసుకొస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. సుల్తానాబాద్ సింగిల్ విండో 102 కోట్ల రూపాయల టర్నోవర్ కు చేరుకొని పారదర్శక పాలన అందిస్తోందని అభినందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డిసిఓ శ్రీమాల, అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, కోపరేటివ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కేడీసీసీబీ బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, అధికారులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్, సీఈవో బూర్గు సంతోష్, డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మరియు బిరుదు కృష్ణ, పన్నాల రాములు, డి.శ్రీనివాసరావు, ముస్త్యాల రవీందర్, డి. ఆనందరావు, దుగ్యాల సంతోష్ రావు, కందునూరి ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల దీక్షలకు ఐఎఫ్టియు సంఘీభావం

గోదావరిఖని , మార్చి 29 (ప్రజా జ్యోతి)
హైదరాబాద్ లో అడ్వకేట్ ఇజ్రాయిల్ హత్యను ఖండిస్తూ గోదావరిఖనిలో బార్ అసోసియేషన్ దీక్షలకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు శనివారం ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాదులో అడ్వకేట్



ఇజ్రాయిల్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హత్యకు కారకులను కఠిన చర్యలు తీసుకోవాలని,న్యాయవాదులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.శిబిరాన్ని సందర్శించిన వారిలో ఐఎఫ్టీయు,సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు డి.రాజేశం,జి.మల్లేశం,పెరుక మొండయ్య,ఎస్.ప్రసాద్,ఎం.సి.బాబు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన బి ఆర్ఎస్ నేతలు

చొప్పదండి ,మార్చి 29 (ప్రజా జ్యోతి):
మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ను చొప్పదండి మండలం మల్లన్న పల్లె గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నేతలు శనివారం కలిసి తెలుగు నూతన విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలను ముందస్తుగా తెలియజేసారు.కార్యక్రమంలో బి అర్ ఎస్ వై నియోజకవర్గ ఉపాధ్యక్షులు భక్తు విజయకుమార్,మండల ప్రధానకార్యదర్శి విద్యార్థి విభాగం దుర్గం గంగాదర్, ప్యా క్స్ మాజి డైరెక్టర్ బండారి కొమురయ్య, ఏ ఎం సి మాజి డైరెక్టర్ బండారి స్వామి,గ్రామశాఖ ఉపాధ్యక్షుడు జాడి చంద్రయ్య, సీనియర్ నాయకుడు బండారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



ఇల్లందు, మార్చి 29, ప్రజాజ్యోతి : తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులకు శనివారం మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగ వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ, పచ్చని పాడిపంటలతో ఇల్లందు నియోజకవర్గ రైతాంగం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు, మార్చి 29, ప్రజాజ్యోతి: ఇల్లందు నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులకు శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ, పచ్చని పాడిపంటలతో ఇల్లందు నియోజకవర్గ రైతాంగం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన భూక్యా దళ్ సింగ్ నాయక్



టేకులపల్లి , మార్చి 29, ప్రజాజ్యోతి : ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ, పచ్చని పాడిపంటలతో ఇల్లందు నియోజకవర్గ రైతాంగం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు.

## సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొడుగులు వితరణ

సత్తుపల్లి మార్చి29 ప్రజా జ్యోతి. సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్తుపల్లి లోని రోడ్డు పక్కన పేద, దినసరి వ్యాపారస్తులకు 5 స్టాండ్ గొడుగులు శనివారం అందించారు. వీరు చుట్టుపక్కల



గ్రామాల నుంచి సైకిల్ పై రోడ్డు పక్కన పళ్ళు అమ్ముకునే పేదవారు ఎండాకాలం అవడం వల్ల ఎండకు ఇబ్బంది పడుతున్నారని,ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కావడంతో గొడుగులు కొనుక్కునే స్తోమత లేక,వీరి పరిస్థితి గమనించిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి ఐదుగురికి స్టాండ్ గొడుగులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా తమకు గొడుగులు లు అందజేసిన సుధారాణికి దినసరి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి హామీ కూలీల భవిష్యత్తు బంగారమే ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి మార్చి29 ప్రజా జ్యోతి. ఉపాధి హామీ కూలీల భవిష్యత్తు బంగారమేనని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి



గ్రామంలో గల ఈజీఎస్ ఉపాధి హామీల కూలీల దగ్గరకువెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా,టైం కి బ్యాంకులో డబ్బులు పడుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి అని పేరు పేరున అడిగి తెలుసుకున్నారు. వారికి కావలసిన టెంట్, మంచినీటి సౌకర్యం,ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేపించారు. భవిష్యత్ మీదేనని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదలకు అభివృద్ధి చెందటమే తమ పార్టీ ధ్యేయం అని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఏర్పాటు చేశారని, దీని ద్వారా ప్రతినిరుపేదకు సంవత్సరానికి 12,000 రూపాయల చొప్పున తమ బ్యాంకు ఖాతాలలో జమవుతాయని అన్నారు. అర్హులు తమ బ్యాంకు ఖాతాలను అప్డేట్ చేసుకోవాలని,ఇంకా ఏమైనా కావాలన్నా సరి చూసుకోవాలని వారికి పలు సూచనలు సలహాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రోద్బలంతో నియోజకవర్గ అభివృద్ధి పదంలో ముందుకు సాగిపోతుందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు లబ్ది చేకూరుతాయని తెలియజేశారు. ఆమె వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు భరత్ కుమార్,ఒగ్గు భూపతిరెడ్డి,హలవత్ అర్జున్,ధరావత్ కృష్ణ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి మార్చి29 ప్రజా జ్యోతి . తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని మసీదు రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద పార్టీ పతాకావిష్కరణ చేసి, వేసవికాలం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చలివేంద్రం ఏర్పాటు చేయడం చేసి,



మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పొట్రూ వెంకటరామారావు, వినుకొండ రమేష్, తిమ్మిడి రాంబాబు, మల్లూరు మోహన్,రాచర్ల చందు, రాచర్ల మోహన్ రావు , అనిల్ రెడ్డి ,పొట్రూ సరస్వతి ,పల్లగాని రమ్య, మట్టా సత్యవాణి , మన్నెపల్లి కుసుమ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# యుగారంభానికి పునాదే ఉగాది

**షడ్రుచుల సమ్మేళనమే ఉగాది**

**మానవజీవితానికి ప్రకృతికి సంబంధించిన**

**అచ్చమైన తెలుగు వారి పండుగ**

**పుడమితల్లిని పులకింపజేసే వసంతరుతువు ఆగమనం**

**నేటి నుండి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం**

అశ్వారావుపేట, మార్చి29, ప్రజాజ్యోతి: అచ్చమైన ప్రకృతి పండగ ఉగాది. ఇది తెలుగువారి తొలి పండుగ. ఈ రోజు నుంచే తెలుగువారికి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుందని పెద్దలు చెబుతారు. అందుకే కొత్త పనులను ఈరోజునే చాలా మంది ప్రారంభిస్తారు. ఈ రోజునే బ్రహ్మదేవుడి అనుగ్రహంతో ఒక కల్పం ప్రళయంతో అంతమై తిరిగి కొత్త కల్పంలో సృష్టిని ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. వైకుంఠనాథుడు మత్స్యావతారాన్ని ధరించి, సోమకుడిని సంహరించి వేదాలను కాపాడింది కూడా ఉగాది రోజునే అని'ఉగాది' అన్న తెలుగు మాట 'యుగాది' అనే సంస్కృతపద వికృతి రూపమని చెబుతారు. అపరిమితమైన కాలంలో పరిమితమైనది మానవ జీవితం అని అందులో మంచి చెడులు సుఖదుఃఖాలు భావావేశాలు నిండి ఉంటాయని అందుకే మానవ జీవితాన్ని షడ్రుచుల సమ్మేళనంతో పోలుస్తుంటారు. అలాంటి పరిమితమైన మానవ జీవితానికి ప్రకృతికి విడదీయలేని విడదీయరాని సంబంధం ఉంది మన పండుగలలో ఉత్సవాలలో సాంప్రదాయాలలో ఆచారాలలోనూ ఆ విషయం స్పష్టం అవుతూనే ఉంది. ప్రకృతిలోంచి చేర్చిన షడ్రుచుల సమ్మేళనమే ఈ తెలుగు సంవత్సరాది రోజున నూతన శకం పురుడుపోసుకుందని చెబుతారు. యుగారంభానికి పునాది వేసింది కూడా నేడేనని అందుకే ఉగాదిని కాలానికి సంబంధించిన పండుగగా పూర్వీకులు చెప్పుకుంటారు.

### తెలుగువారి తొలి పండుగ...


ఒక సంవత్సర కాలాన్ని ఆరు రుతువులు 12 నెలలుగా విభజిస్తే ఏడాదిలో వచ్చే తొలి ఋతువే వసంతరుతువు తొలిమాసం చైత్రమాసం వసంతం ఆగమన వేళ కోకిలలు పకృతిని చూసి పరవశిస్తూ గాలాపాన చేస్తుంటాయి కొత్త చిగురుతో చెట్లు



కలకలాడుతుంటాయి హిందీలో లేలేత చిగుళ్ళతో ఉన్న చెట్లు పాతను తరిమేసి కొత్తను ఆహ్వానించాలని మానవ జీవితాలకు సంకేతం ఇస్తూ ఉంటాయి. ప్రకృతి కొత్త జీవితానికి స్వాగతం పలకమంటూ ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతూ కొత్త ఆశలతో ఆనందాలతో తెలుగు సంవత్సరం అంతా ఆనంద నిలయంగా మారాలంటూ దారి చూపుతుంది. ఇది సర్వ మానవాళికి కనుల పండుగ కాలమానంలోని అంశాలన్నింటిని పూర్తిగా ఖగోళ శాస్త్రరీత్యా పురాతన భారతీయులు నిర్ణయించారు. కాలమాన అంశాలైన రోజు, వారం, పక్షం, కార్తె, మాసం, రుతువు, ఆయనం, సంవత్సరం, పుష్కరం, శకం, యుగం, కల్పకం మొదలైన అన్నింటినీ ఖగోళ శాస్త్ర ఆధారంగానే ఏర్పాటు చేసుకున్నారు. ఖగోళపరమైన కాలమానాన్ని పురాణకాలం నుంచి ఆచరించడం భారతీయుల ఘనత. ఇది మన భారతీయుల కాలమాన పరిజ్ఞానానికి ఉన్న అవగాహనను తెలిజేస్తుంది. అంతేకాదు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా ఉంది ఉగాది

### షడ్రుచుల (ఆరు)సమ్మేళనం..

ఉగాది నాడు షడ్రుచుల పచ్చడిని ఆరగించడం వెనుక జీవితసారం గోచరిస్తుంది. ఈ పచ్చడిలో తొలిరుచి మధురం.. తీపినిస్తుంది కొత్తబెల్లం.. ఇది ఆనందానికి సంకేతం.. కొత్త బెల్లం ఆకలిని కలిగిస్తుంది.ఉగాది పచ్చడిలో రెండో రుచి ఆమ్లం .. పులుపు.. ఈ రుచి విసుగుకి సంకేతం. పులుపు జీవితంలో నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితులను సూచిస్తుంది. ఉగాది పచ్చడిలో ఈ రుచి కోసం కొత్త చింతపండుని ఉపయోగిస్తారు. చింతపండు కఫ వాతాల్ని పోగొడుతుంది . ఉగాది పచ్చడిలో మూడో రుచి కటు.. అంటే కారం. ఈ రుచి సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతంగా నిలుస్తుంది. కారం శరీరంలోని క్రిముల్ని నాశనం చేస్తుంది.ఉగాది పచ్చడిలో మరో ముఖ్యమైన రుచి లవణం.. ఉప్పు.. ఇది భయానికి జీవితంలో ఉ



త్సాహం, రుచికి సంకేతం.. ఉగాది పచ్చడి ఆరు రుచుల్లో అతిముఖ్యమైదని చేదు.. ఇది జీవితంలో కలిగే బాధలకు.. దుఃఖనికి సంకేతం.. ఈరుచి కోసం వేప పువ్వుని ఉపయోగిస్తారు. ఈ వేపపువ్వు శరీర ఆరోగ్యానికి కూడా పలు విధాలుగా మేలు చేస్తుంది. ఉగాది రోజున అభ్యంగ స్నానం చేసి.. ఉగాది పచ్చడి చేసి.. పరగడుపున అల్పాహారంగా తీసుకుంటారు. ఉగాది పచ్చడి .. ఆహారం లో ఉండే ఔషధ గుణాన్ని, వృక్షసంరక్షణ అవసరాన్ని, ఆయుర్వేదానికి ఆహారానికి గల సంబంధాన్ని చెబుతుంది. మనిషి జీవితంలో ఉండే ఎదురయే కష్ట సుఖాలను ఒకేరీతిన చూడాలని సూచిస్తుంది.

### పంచాంగ శ్రవణం..

మానవ జీవితానికి అత్యంత ముఖ్యమైనవి తిథి, వార నక్షత్రాలు వీటి ఆధారంగానే జ్యోతిష్య పండితులు మన భవిష్యత్తుని చూస్తారు. ఉగాది రోజు ప్రతి ఒక్కరూ పండితుల వద్దకి వచ్చి పంచాగశ్రవణాన్ని ఆలకిస్తారు. ఆ ఏడాదిలో తమ తమ జీవితాలలో కలిగే మంచి చెడు అన్నిటినీ ముందుగానే తెలుసుకుని వ్యవహరిస్తూ ఉంటారు. ఈ పద్ధతిని మన పూర్వీకులు ఎప్పటి నుంచో పాటిస్తూనే వస్తున్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లందు, మార్చి 29, ప్రజాజ్యోతి: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో 1వ వార్డు సత్యనారాయణ పురంలో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. స్థానిక బుగ్గవాగు వద్ద గల ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధిని చేయడం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఆనాడు పేదవాడి ఆకలి తీర్చడానికి అన్న ఎన్టి రామారావు తీసుకున్న నిర్ణయమే తెలుగుదేశం పార్టీ అని, రూ. 2లకే కిలో బియ్యం, కూడు, గుడ్డ నినాదంతో, పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకురావడం జరిగిందన్నారు. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించిందని, టీడీపీ మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని స్పీకర్ చేసిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాదును తీర్చిదిద్దిందని, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీవిని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని తెలిపారు.





రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెలిమల బాబు, దాసరి గోపాలకృష్ణ, శ్యామ్ తీవారి, కారు నరసన్న, మైపా బాలరాజు, బాబు చారి, అయ్యోరి నాగరాజు, కంది రవి, బి. నాగేశ్వరరావు, భాస్కర్, చుక్కకుల వెంకటేశ్వరరావు, దేశవత్ శ్రీ హరి, కొబ్బరి శివ, మాటేలా రత్నాకర్, కదారి నటరాజ్, ముక్కు శ్రీవెద్, దేవరకొండ నవీన్, కామ ప్రణయ్, నాగులు, రాజు, శ్యామ్, బాసాని నవీన్, రమేష్, భాస్కర్ రావు, డి. అనిల్ కుమార్, మహేష్, కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తుంబురు.దయాకర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి శనివారం,నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ నందు చేతన ఫౌండేషన్ వారు సమాజానికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమం చేపట్టారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లిలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో స్వార్థంతో కూడుకున్న ఆలోచనలు ఉన్నాయి. అలాంటి సమయంలో చేతన ఫౌండేషన్ వారు




సొంతంగా విరాళాలు సేకరించి వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి మనిషి తన వంతు బాధ్యతగా సమాజానికి ఏం చేయాలో ఆలోచించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని.సురేష్,కొమ్మినేని. అనిల్, నవీన్ మరియు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల.సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి.రమేష్,నెల్లూరి. భద్రయ్య, భూక్యా సురేష్ నాయక్,బొందయ్య, మామిడి.వెంకన్న, హనుమంతరావు,లక్ష్మీ నారాయణ,నాగరాజు,అంజనీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు ముందుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి మంత్రి ఆదేశాల







లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు - వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్. నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరిన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు. ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు. అర్హులకు భూ పట్టాలను ఆర్డిఓతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించు కోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడీయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ఉగాది , రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి

కూసుమంచి మార్చి 29 ప్రజా జ్యోతి మండల ప్రజలకు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డికోరారు ఈ



సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా రంజాన్ పండుగ సందర్భంగా మండల ముస్లిం సోదరి సోదరి మణులకు ప్రత్యేకంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం రోహిత్ మహారాజ్

బషీరాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి



తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా ఉగాది వేడుకలు జరుపుకోవాలని ఈ ఉగాది ప్రజల జీవితంలో వెలుగులు నింపాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం రోహిత్ మహారాజ్ అన్నారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ,వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తీపి, పులుపు, ఉప్పు, కారం చేదు, వగరు కలయికనే ఉగాది పచ్చడి ప్రత్యేకత అని అన్నారు. మానవ జీవితంలో కూడా కష్టం, సుఖం, ఆనందం ,మనశ్శాంతి, ఇవన్నీటికీ కూడా జీవితంలో ఎదుర్కోవాలని ఏం రోహిత్ మహారాజ్ పేర్కొన్నారు. చైత్రమాసంలో నిర్వహించే ఉగాది ఎంతో ప్రత్యేకత ఉందని సూచించారు. మెదు వారిన చెట్లు చిగురించి పచ్చదనాన్ని పరిచే ఈ ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త మార్పులు తిరగాలని పేర్కొన్నారు.

## ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలి

### –హన్షీ పరంజీత్ సింగ్

అమీర్ పేట: ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలని వరల్డ్ కరాటే ఫౌండేషన్ రెఫరీ హన్షీ పరంజీత్ సింగ్ అన్నారు. అమీర్ పేటలోని గురు గోబింద్ సింగ్ జీ స్పోర్ట్స్







కాంప్లెక్స్ లో రెండు రోజుల పాటు జరిగిన ఫస్ట్ తెలంగాణ స్టేట్ కుబోడో శిక్షణ శిబిరానికి శనివారం ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరంజీత్ సింగ్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో నేరాలు పెరిగిపోయాయని అన్నారు. నేరస్తుల నుంచి తమను తాను రక్షించుకునేందుకు కనీస యుద్ధ మెలకువలు ప్రతిఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు యుద్ధ విద్యల్లో నైపుణ్యం సంపాదించాలని ఆకాంక్షించారు. రెండు రోజుల కరాటే శిక్షణను నిర్వహించి విద్యార్థిని, విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తున్నందుకు నిర్వాహకుడు షిహాన్ బాబురాజ్ ను ఆయన ప్రశంసించారు. అనంతరం బాబురాజ్ మాట్లాడుతూ కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలను అభ్యసించడం ద్వారా దేహధారుడ్యంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. తమను తాము రక్షించుకోవడమే కాకుండా ఇతరులను రక్షించే సామర్థ్యం లభిస్తుందని వివరించారు. ప్రసంగం అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు డీఎల్ నారాయణ, మురళిధర్, సువర్ణ రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ జాతరకు వెళ్లొద్దామా...

### – ఉగాది జాతరకు ముస్తాబైన నల్ల పోచమ్మ ఆలయం
### – నేడు ఎడ్లబండ్ల ప్రదర్శన

నాగిరెడ్డిపేట్, మార్చి29(ప్రజాజ్యోతి): నల్ల పోచమ్మ,ఎర్ర పోచమ్మ గోవిందా గోవిందా ఎలుగెత్తి కొలిచే నల్ల పోచమ్మ కోరిన



కోరికలను తీరుస్తూ భక్తుల పాలిట కల్పవల్లిగా విరాజిల్లుతోంది నల్లపోచమ్మ అమ్మవారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల నల్ల పోచమ్మ దేవాలయం ఉత్సవాలకు ముస్తాబైంది. ఏటా ఉగాది పండగ రోజు నాలుగు రోజుల పాటు వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ వస్తోంది. ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. అందుకోసం అమ్మవారి ఆలయాన్ని రకరకాల పూలతో అందంగా అలంకరించారు. ఈ ప్రాంతంలో ఏడుపాయల వన దుర్గమ్మ జాతర తర్వాత అంతటి ప్రాశస్త్యం ఈ అమ్మవారి ఉత్సవాలకు ఉంది. నాలుగు రోజుల పాటు కొనసాగే ఉత్సవాలకు మండల కేంద్రంలోని వీధులన్నీ జనసంద్రం అవుతాయని అమ్మవారి శరణం కోరి వచ్చిన భక్తుల కోరిక తీరుస్తూ భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తుందని ఉత్సవాలకు మండలంలోని ఆయా గ్రామాలతో పాటు,ఇతర జిల్లాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం నుంచి జరిగే ఈజాతర కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసారు. ఆలయానికి, మండపానికి రంగులు వేసి విద్యుత్తు దీపాలతో అలంకరించారు. పరిసరాల్లో మొరం పోసి చదును చేశారు. ప్రధాన రోడ్లకు రెండు చోట్ల సూచికలు, భక్తుల రద్దీని పురస్కరించుకొని క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే వివిధ దుకాణాలు వెలిశాయి. తొలి రోజున (30న) ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన, రెండో రోజున బోనాలు ఊరేగింపు,మూడో రోజున రథం,తదితర కార్యక్రమాలు ఉంటాయి.

**స్థల పురాణం :-**



సుమారు వందేళ్ల కంటే ముందు ఇక్కడ చెట్టు కింద అమ్మవారి విగ్రహం వెలిసింది. దీంతో దేవాలయం నిర్మించి అమ్మవారి విగ్రహ ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మ కర్త బొల్లు నర్సింహా రెడ్డి తెలిపారు. పూర్వికుల నుంచి ఉగాది రోజున అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తామని సాయంత్రం ఆలయం చుట్టూ బండ్ల ప్రదర్శనను నిర్వహిస్తామని ఈ వేడుకలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ప్రతి ఏడు భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఆ రద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే అమ్మవారి జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు.

### భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం

-ఆలయకమిటీ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి



నాలుగు రోజులపాటు జరిగే నల్ల పోచమ్మ జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం. నిరంతర విద్యుత్తుతో పాటు నీటి సరఫరాకు ఏర్పాట్లు చేశాం. అన్ని శాఖల సమన్వయంతో జాతరను వైభవంగా నిర్వహిస్తాం. గ్రామస్థుల సహకారంతో లోటుపాట్లు కలుగకుండా చూసుకుంటాం.

### ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

- ఎస్సై మల్లారెడ్డి



శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఉగాది ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఇటువంటి ట్రాఫిక్ సమస్య అతని తలెత్తకుండా మార్కింగ్ చేసిన విధంగా దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని అత్యవసర ఆపద సమయంలో మా సిబ్బందికి లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## గోనూర్ లో సివిల్ రైట్స్ డే

### –అందరూ సోదర భావంతో ఉండాలి
### –తాహశీల్దార్ తారా సింగ్

తాండూర్ మార్చి 29 ప్రజా జ్యోతి : తాండూర్ మండలం గోనూర్ గ్రామములో వివిధ శాఖల అధికారుల సమక్షంలో సివిల్ రైట్స్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ తార సింగ్



మాట్లాడుతూ గ్రామాలలోని అన్ని వర్గాల ప్రజలు కూడ సమానత్వంతో ఉండడమే కాకుండా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఎవరు కూడా సాంఘిక అసమానతలు ఎవరిపైన కూడా చూపరాదని హెచ్చరించారు. గతంలో వలె కులమత బేధాలు పెడుతూ హోటల్లు, దుకాణాలు, ఇతర వినియోగదారుల ప్రదేశాలలో అంటరానితనం అంటూ రెండు గ్లాసుల విధానం అనే దానిని గ్రామములో కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ముందు తరాలకు మనము ఆదర్శంగా నిలవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పవన్ కుమార్, ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం వార్డేన్ గోవిందు, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## నేడు ఉగాది పర్వదినం.. షడ్రుచుల సమ్మేళనం

### విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం

నర్వ మార్చి 29 ప్రజా జ్యోతి:

**ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ.తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది.కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గుర్తింపు తెచ్చుకుంది.చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు,గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు.విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత,చరిత్ర గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**



మామిడి తోరణాలతో అలంకరించిన గృహాలు.....కోయిల రాగాలు....మామిడి,వేప పూతలు...పల్లెల్లో సంబరాలు... పిండి వంటలు....కొత్త బట్టలు...ఉగాది పచ్చడి...పంచాంగ శ్రవణాలు....కవితా గోష్టులు....పెద్దల ఆశీస్సులు ఇవన్నీ కలిపితే ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ ఉగాది. ఆదివారం రోజు విశ్వావసు నామ సంవత్సర ఉగాది ని జరుపుకోనున్నాం.తెలుగు కాలమానం ప్రకారం మొదట జరుపుకొనే పండుగ కావడంతో దీన్ని (యుగాది),ఉగాది అని అన్నారు.ఖగోళసిద్ధాంత రీత్యా బ్రహ్మ ఈ రోజునే సృష్టి రచన ప్రారంభించాడని అంటారు.ఏ ఇంట్లో చూసినా పండుగకళ తొణికిసలాడుతుంది.

### ఉగాది పండగ విశిష్టత

చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు.సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి.చైత్ర పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు.అంటే కాలగణాన్ని గ్రహ,నక్షత్ర, రుతు,మాస,వర్ష,వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం.అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది.అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు.

### ఉగాది పచ్చడి ప్రాముఖ్యత

ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది.జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది.పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి,అనుభవానికి ప్రతీక.



1) బెల్లం – తీపి– ఆనందానికి ప్రతీక.
2) ఉప్పు– జీవితంలో ఉత్సాహం,రుచికి సంకేతం.
3) వేప పువ్వు – చేదు– బాధకలిగించే అనుభవాలు.
4) చింతపండు – పులుపు – నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు.
5) పచ్చి మామిడి ముక్కలు – వగరు %-% కొత్త సవాళ్లు.
6) కారం – సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు.

## ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు..

### బిల్లుపాడు ప్రజలందరికీ నేనున్నా
### తండ్రి విగ్రహావిష్కరణ సభలో జక్కంపూడి రాము

తల్లాడ, మార్చి 29 (ప్రజాజ్యోతి న్యూస్): నేను ఇండియాలో ఉన్నా అమెరికాలో ఉన్నా మీకు ఏ సమస్యలు ఉన్న నాకు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు జక్కంపూడి రాము అన్నారు. శనివారం విగ్రహావిష్కరణ సభలో ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ



జీవితంలో మీ నాన్న ఏమి సాధించారని నన్ను కొంతమంది అడుగుతున్నారని, నేను తల ఎత్తుకొని చెబుతాను నా తండ్రి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించారని, ఈ ప్రజలందరి అభిమానం సంపాదించారని గుర్తు చేశారు. ఆస్తులు, ఐశ్వర్యాలు అక్కర్లేదని, మా నాన్న జక్కంపూడి అని, దట్ ఇస్ మై బ్రాండ్ అని అన్నారు. దీంతో హాజరైన వారందరూ హర్షధ్వానాల మధ్య చప్పట్లు కొట్టారు.










Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967